ప్రజాశక్తి

సోమవారం 13 అక్టోబర్ 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

ఏఎంఆర్ గ్రానైట్ మైనింగ్ రాయల్టీ

ఒప్పందం రద్దు చేయాలి

- పరిశ్రమలను తెరిపించాలి
- కూలీలకు ఉపాధి కల్పించాలి..
- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఏఎంఆర్ ప్రైవేట్ సంస్థకు అప్పగించిన గ్రానైట్ మైనింగ్ రాయల్టీ వసూలు ఒప్పందం ఉపసంహరించి.. గ్రానైట్ పరిశ్రమలను తెరిపించి కూలీలకు ఉపాధి కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు ప్రభుత్వాన్ని ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 1 నుండి గ్రానైట్ మైనింగ్ రాయల్టీ వసూలును ఏఎంఆర్ ప్రైవేట్ సంస్థకు అప్పగించడం తీవ్ర వివాదాస్పదం అవుతోందన్నారు. గతంలో ఒక్కో బ్లేడుకు విధించిన రూ.27 వేలు రాయల్టీని ఒక్కసారిగా రూ.35 వేలకు పెంచడం వల్ల రూ.70 వేలు, అదనంగా జిఎస్‌టి రూ.12 వేలు విధించడంతో ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు అక్టోబర్ 1 నుంచే పరిశ్రమలను మూసివేసినట్లు పేర్కొన్నారు. దీని ప్రభావం వల్ల ఆయా పరిశ్రమల్లో పని చేస్తున్న వేలాది మంది కార్మికులు, ముఖ్యంగా చీమకుర్తి, గ్రోత్ సెంటర్, ఒంగోలు పరిధిలో పనిచేస్తున్న వలస కూలీలు, ఆకలితో రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

జిల్లాలో సుమారు 2,500 ఫ్యాక్టరీల్లో 25 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని, వీటిలో చీమకుర్తి పరిధిలోనే దాదాపు 1,200 ఫ్యాక్టరీలు ఉండగా, ప్రస్తుతం 15 వేలమంది వలస కూలీలు బీహార్, ఒడిశా, యుపి, రాజస్థాన్ రాష్ట్రాల ▶ 2లో

తీరంలో ఘోరం

- వాడరేవులో రెండు చోట్ల ఐదుగురు విద్యార్థులు గల్లంతు
- ముగ్గురు మృతి
- ఇద్దరి కోసం కొనసాగుతున్న గాలింపు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ ఉమామహేశ్వర్
- మృతదేహాలు ఏరియా వైద్యశాలకు తరలింపు

మెయిన్



మృతిచెందిన సాయి మణిదీప్ (ఫైల్), జీవన్ సాత్విక్ (ఫైల్), శ్రీ సాకేత్ (ఫైల్), గల్లంతయిన షారోన్ (ఫైల్), కృష్ణప్రసాద్ (ఫైల్)

దొనకొండపై

మళ్లీ ఆశలేనా.?

- మంత్రివర్గ సమావేశంలో బిడిఎల్ యూనిట్‌పై నిర్ణయం
- పరిశ్రమ నిజంగా వస్తుందా? అనే చర్చ
- పామూరు వద్ద పారిశ్రామిక క్లస్టర్‌పైనా కనిపించని పూర్తి స్పష్టత

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ప్రకటనలు.. హామీలు.. కీలక వేదికల్లో నిర్ణయాలు.. వీటిపై ఇప్పుడు జనంలో నమ్మకం పోయింది. ఎందుకంటే పాలకులుగా ఉన్నప్పుడు చెప్పినవి గానీ, ప్రతిపక్షంలోకి చేరినప్పుడు చేసే వాగ్దానాలు గానీ అనేకం అమలు కాకపోవడమే కారణం. ఇప్పుడూ దొనకొండపై ఇదే చర్చ సాగుతోంది. తాజాగా దొనకొండ వద్ద బిడిఎల్ సంస్థ నేతృత్వంలో రక్షణ రంగ యూనిట్‌ను నెలకొల్పేందుకు మంత్రివర్గ సమావేశంలో భూకేటాయింపులు చేస్తూ తీర్మానం చేశారు. 1400 ఎకరాల భూమిని కేటాయించారు. దీంతో పాటు సిబ్బంది క్వార్టర్ల కోసం మరో 146 ఎకరాలు ఇవ్వాలని నిర్ణయించారు. భూమికి ఎంత ఇచ్చి సేకరించాలో కూడా తీర్మానంలో పేర్కొన్నారు. రూ.1200 కోట్ల పెట్టుబడులతో రక్షణ రంగ పరికరాల తయారీ యూనిట్‌ను పెట్టాలనేది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం. కేంద్రం నుంచివచ్చిన ప్రతిపాదనకు ఇక్కడ భూములను కేటాయించారు. దీంతో పాటు ఇక్కడ రెండో ప్రపంచ యుద్ధకాలం నాటి విమానాశ్రయాన్ని కూడా అభివృద్ధి చేయాలని సిఎం చంద్రబాబు సూచించారు. నిర్ణయాలు, ఆలోచనలు బాగానే ఉన్నాయి. అవి ఆచరణలో అమలు జరిగినప్పుడు అందరికీ ఉపయోగపడతాయి. అయితే ఆచరణలోనే ఏమీ కనిపించడం లేదు. దొనకొండ వద్ద ఇప్పటికే అనేకం ప్రకటించారు. కూటమి వచ్చాకే సోలార్ యూనిట్‌ను ప్రకటించారు. ఇంతవరకూ దాని పనులు ఏమిటనేదీ స్పష్టత లేదు. అసలు దొనకొండ వద్ద పరిశ్రమల కేంద్రాన్ని ప్రకటించింది గతంలో తెలుగుదేశం ప్రభుత్వమే.. ఆనాడు ఈ ప్రాంతానికి పలు కంపెనీలను తెచ్చి భూములు చూపించారు. హెలికాప్టర్ల ఫ్యాక్టరీలు, యుద్ధసామాగ్రి తయారీ కేంద్రాలు, అనేక పరిశ్రమలు వస్తాయని ప్రకటించారు. చైనా నుంచీ వివిధ కంపెనీల ప్రతినిధులు వచ్చి చూశారు. పారిశ్రామిక మండలి సమావేశాల్లోనూ ఇక్కడ భారీ పెట్టుబడులు పెడతారని చెప్పారు. ఆచరణలో ఏ ఒక్కటీ జరగలేదు. ఇక్కడ పెద్దఎత్తున రియల్‌ఎస్టేట్ వ్యాపారం నడిచింది. అది కూడా కుప్పకూలింది. దొనకొండ వద్ద భారీ పరిశ్రమల కేంద్రాన్ని పెడుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇక్కడ నుంచీ జాతీయ రహదారిని నాలుగు వరుసల రోడ్డును వేయాలని ప్రతిపాదించారు. అనేక రకాలుగా ప్రతిపాదనలు ఊహాగానాలు చేశాయి. 25,062 ఎకరాల భూమిని ▶ 2లో

అభివాదం చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు, నాయకులు

ప్రజల్లో చైతన్యం వచ్చినప్పుడే..

ప్రభుత్వాలు తల వంచుతాయి..

8లో

- 'వెలిగొండ'ను తక్షణమే పూర్తి చేయాలి
- మాజీ ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు

ముఖ్యమంత్రి సహాయనిధితో

పేదలకూ కార్పొరేట్ వైద్యం

5లో

ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

ఏఎంఆర్ గ్రానైట్ మైనింగ్ రాయల్టీ ఒప్పందం రద్దు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

నుంచి వచ్చి ఉపాధి పొందుతున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయం కార్మిక వర్గాలపై పిడుగులా పడిందని తీవ్రంగా మండిపడ్డారు. గతంలో ప్రభుత్వం నేరుగా రాయల్టీ వసూలు చేసి ఏడాదికి 450 కోట్ల రూపాయల ఆదాయం పొందుతుండగా, ఇప్పుడు ప్రైవేట్ సంస్థ చేతికి అప్పగించడం వల్ల ప్రభుత్వానికి మాత్రమే కాక పరిశ్రమలకూ, కార్మికులకూ భారీనష్టం కలుగుతుందని అన్నారు. ప్రభుత్వం ఏఎంఆర్‌కు ఇచ్చిన ఒప్పందాన్ని రద్దు చేసి, గతంలో ఉన్న విధానాన్ని పునరుద్ధరించాలని, ఫ్యాక్టరీ యజమానులతో చర్చలు జరిపి సమ్మెను విరమింప చేయాలని డిమాండ్ చేశారు. పనులు కోల్పోయిన కార్మికుల ఉపాధిని కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

దొనకొండపై మళ్లీ ఆశలేనా.?

(మొదటిపేజీ తరువాయి)

కేటాయించారు. ఇందులో ఇప్పటి వరకూ ఏపిఐఐసి 2396 ఎకరాలు కేటాయించగా 1454 ఎకరాలను ఇప్పటికే స్వాధీనం చేసుకుంది. దొనకొండ వద్ద 43.78 ఎకరాల్లో ఏపిఐఐసీ పరిశ్రమల కోసం ప్లాట్లు వేసింది. ఎవరైనా పరిశ్రమలు పెట్టేందుకు వస్తే వారికి ఆ ప్లాట్లు కేటాయించాలని నిర్ణయించారు. అయితే ఒక్కరూ ముందుకు రాలేదు. ఇక్కడ నీళ్లు లేవు. ముడిసరుకు పైనా స్పష్టత లేదు. గ్రానైట్ యూనిట్లు వస్తాయని భావించారు. అయితే చీమకుర్తి నుంచీ ఇక్కడకు రాయిని తెచ్చి దాన్ని ఫ్యాక్టరీల్లో వస్తువులుగా తయారు చేయడం కష్టంగా భావించారు. ఆ తరహా పరిశ్రమలు రాలేదు. గతంలో వైసిపి ప్రభుత్వం కూడా ఇక్కడ పరిశ్రమలు అనే ఆలోచనే చేయలేదు. ఐదేళ్లూ పట్టించుకోలేదు. ఇప్పుడు మళ్లీ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అనేక కొత్త ప్రతిపాదనలు చేసింది. అందులోభాగంగానే దొనకొండ వద్ద బిడిఎల్ యూనిట్ కోసం యత్నాలు చేసింది. ఈ పరిశ్రమ నిజంగానే వస్తే స్థానికులకు ఉద్యోగాలు లభిస్తాయా? సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సిబ్బంది పేరుతో బయట నుంచి నియామకాలు చేస్తే అప్పుడు పరిస్థితి ఏమిటనేదీ చూడాలి. ఇక్కడ పరిశ్రమపై ఇప్పుడు ఆ ప్రాంతంలో చర్చ సాగుతోంది. గతంలో అనేకం ఇలాగే చెప్పారంటున్నారు. ఆచరణలో లేకపోవడమే జనంలో ఆశలు తప్ప నిజమవుతాయనే నమ్మకం కనిపించడం లేదు. ఇదిలా ఉండగా పామూరు వద్ద మరో పారిశ్రామిక క్లస్టర్‌ను ప్రకటించారు. హడ్కో రుణంతో దీన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఈ పాటికే కనిగిరి నియోజకవర్గంలో నిమ్జ్ ఉంది. దీని కింద చేపట్టినవే ఏమీ ముందుకు సాగలేదు. పరిశ్రమల కోసం వేసిన వెంచర్లు ఖాళీగా ఉన్నాయి. దీనిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఈ క్లస్టర్‌లో ఏ తరహా పరిశ్రమలు వస్తాయనేదీ చూడాలి.

ప్రమాణ స్వీకారం చేస్తున్న క్రాంతికుమార్

ఘనంగా తర్లుపాడు పిఎసిఎస్ అధ్యక్షుడు

క్రాంతికుమార్ ప్రమాణ స్వీకారోత్సవం

ప్రజాశక్తి-మార్కాపురం

తర్లుపాడులోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా వెలుగు క్రాంతికుమార్ ఆదివారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు. మార్కాపురం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఈ వేడుక జరిగింది. ముఖ్య అతిథిగా జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఇమ్మడి కాశీనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ క్రాంతికుమార్ రైతులకు అండగా నిలవాలన్నారు. రుణాలు విరివిగా ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మార్కాపురం సొసైటీ చైర్మన్ జవాజి రామానుజులరెడ్డి, మిట్టమీదపల్లి సొసైటీ చైర్మన్ గులమారి నాసరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నలుగురు జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-కంభం రూరల్

మండలంలోని దేవనగరం గ్రామం సమీపంలో పేకాట ఆడుతున్న నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.5,320 స్వాధీనం చేసుకున్నట్లు కంభం ఎస్‌ఐ బి నరసింహారావు తెలిపారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-మార్కాపురం

స్థానిక రెడ్డి సంక్షేమ సేవా సంఘం కార్యాలయంలో మార్కాపురం నియోజకవర్గ కన్వీనర్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు గుంటక సుబ్బారెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఆదివారం నాడు పట్టణంలోని 200 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం కో-కన్వీనర్ కర్నా వెంకట నరసింహారెడ్డి, గౌరవాధ్యక్షులు వెన్నా వెంకటరెడ్డి,

దుప్పట్లు పంపిణీ చేస్తున్న గుంటక సుబ్బారెడ్డి

తిరుమలరెడ్డి వెంకటరామిరెడ్డి, గుంటక భాస్కర్‌రెడ్డి, వల్లపురెడ్డి నిఖిలేశ్వర్‌రెడ్డి, వెంకట నారాయణరెడ్డి, చిన్న వెంకటరెడ్డి, రామకృష్ణారెడ్డి, బత్తుల వెంకటరెడ్డి, దుగ్గెంపూడి జయరామిరెడ్డి, కె మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం పూర్వపు **ఆంధ్రాబ్యాంక్ / కార్పొరేషన్ బ్యాంక్ ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇప్పుడు ఈ ఖాతాలు అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ కు బదలాయించబడినది,** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సందలి రూల్ 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలు, కో-ఆబ్లిగెంట్స్, తనఖాదారులు మరియు హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన** దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన **బకాయి మొత్తము** కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ వారిచే** ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 30-10-2025**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడ మైనది. **బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది, రిజర్వు ధర, ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.**

ఇ-వేలం తేది & సమయం : 30-10-2025, మ॥ 12.00గం. నుండి సా॥ 05.00 గం. వరకు
(10 ని॥ల అపరిమిత స్వీయ పాడిగింపులతో)

1) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : మెస్సర్స్ దేవతు అప్పెరల్స్, ప్రొ॥. దేవతు చంద్రశేఖర్, గాంధీనగర్, మంగమూరు డొంక, ఒంగోలు, ఆంధ్రప్రదేశ్-521121. **కో-అప్లికెంట్ : శ్రీ దేవతు చంద్రశేఖర్,** తండ్రి : దేవతు సాంబశివరావు, డి.నెం. 4-1-45, గంటపాలెం, త్యాగరాజ మందిరం ఎదురుగా, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఎపి - 523001. **హామీదారులు : 1) శ్రీమతి దేవతు పుష్పలత,** భర్త : దేవతు సాంబశివరావు, డి.నెం. 14-1-45, గంటపాలెం, త్యాగరాజ మందిరం ఎదురుగా, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఎపి - 523001. **2) శ్రీ దేవతు యశోకృష్ణ,** తండ్రి : దేవతు సాంబశివరావు, డి.నెం. 14-1-45, గంటపాలెం, త్యాగరాజ మందిరం ఎదురుగా, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఎపి - 523001.
బకాయి మొత్తం : తేది. 30.09.2025 నాటికి రూ. 56,04,516.94 పై. (అక్షరాలా యాభై ఆరు లక్షల నాలుగు వేల ఐదు వందల పదహారు రూపాయల తొంభై నాలుగు పైసలు మాత్రమే) మరియు ఒప్పందం చేసుకున్న రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : ఆస్తి 1 : శ్రీ దేవతు యశోకృష్ణ, తండ్రి : సాంబశివరావు గారి పేరిట ప్రకాశం జిల్లా, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, డి.నెం. 12-1090/13, పేర్నమిట్ట, పేర్నమిట్ట గ్రామం ఎస్.నెం. 183/8, ప్లాట్ నెం. 321 & 322 వద్ద మొత్తం 560.44 చ॥గ॥ల ఆస్తి నందు అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 25.47 చ॥గ॥ల ఆస్తితో పాటు అందలి నిర్మించిన శ్రీ విజయ సాయి టవర్స్ నందు ఫ్లింత్ ఏరియా & కామన్ ఏరియా 1000 చ॥అ॥లతో 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 301-ఎ కి చెందిన రెసిడెన్షియల్ ఫ్లాట్. **హద్దులు : తూర్పు :** ఖాళీ స్థలము & ఫ్లాట్ నెం. 301, **దక్షిణం :** ఖాళీ స్థలము, **పడమర :** లిఫ్ట్ & ఫ్లాట్ నెం. 302, **ఉత్తరం :** కామన్ కారిడార్. గూగుల్ కోఆర్డినేట్స్ : 15.507817, 80.004433.

రిజర్వు ధర : రూ. 18,87,000/- ధరావత్తు : రూ. 1,88,700/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 18,870/-

ఆస్తి నెం. 2 : శ్రీమతి దేవతు పుష్పలత, భర్త : సాంబశివరావు గారి పేరిట ప్రకాశం జిల్లా, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, పేర్నమిట్ట, పేర్నమిట్ట గ్రామం ఎస్.నెం. 183/8, ప్లాట్ నెం. 321 & 322 వద్ద మొత్తం 560.44 చ॥గ॥ల ఆస్తి నందు అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 25.47 చ॥గ॥ల ఆస్తితో పాటు అందలి నిర్మించిన శ్రీ విజయ సాయి టవర్స్ నందు ఫ్లింత్ ఏరియా & కామన్ ఏరియా 1000 చ॥అ॥లతో 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 301-ఎ కి చెందిన రెసిడెన్షియల్ ఫ్లాట్. **హద్దులు : తూర్పు :** ఖాళీ స్థలము & ఫ్లాట్ నెం. 301, **దక్షిణం :** ఖాళీ స్థలము, **పడమర :** లిఫ్ట్ & ఫ్లాట్ నెం. 302, **ఉత్తరం :** కామన్ కారిడార్. గూగుల్ కోఆర్డినేట్స్ : 15.507817, 80.004433.

రిజర్వు ధర : రూ. 18,93,000/- ధరావత్తు : రూ. 1,89,300/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 18,930/-

2) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : ఋణగ్రహీతలు : 1) శ్రీ గోపిశెట్టి సాయి కృష్ణ, తండ్రి : వెంకటేశ్వరరావు, డి.నెం. 20-1-20, టిబి రోడ్డు, బండ్లమిట్ట, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523001. **2) శ్రీ గోపిశెట్టి సాయి కృష్ణ,** తండ్రి : వెంకటేశ్వరరావు, ఫ్లాట్ నెం. 103, గ్రౌండ్ ఫ్లోర్, ఎస్ రాంబాబు టవర్స్, సర్వే నెం. 564, కొత్తపట్నం రోడ్డు, కార్తికేయ నగర్, కొప్పోలు, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, ప్రకాశం జిల్లా - 523002. **కో-అప్లికెంట్స్ : 1) శ్రీమతి గోపిశెట్టి బుజ్జమ్మ,** భర్త : వెంకటేశ్వరరావు, డి.నెం. 20-1-20, టిబి రోడ్డు, బండ్లమిట్ట, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523001. **2) శ్రీమతి గోపిశెట్టి బుజ్జమ్మ,** భర్త : వెంకటేశ్వరరావు, ఫ్లాట్ నెం. 103, గ్రౌండ్ ఫ్లోర్, ఎస్ రాంబాబు టవర్స్, సర్వే నెం. 564, కొత్తపట్నం రోడ్డు, కార్తికేయ నగర్, కొప్పోలు, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, ప్రకాశం జిల్లా - 523002.
బకాయి మొత్తం : తేది. 30.09.2025 నాటికి రూ. 28,23,093.21 పై. (అక్షరాలా ఇరవై ఎనిమిది లక్షల ఇరవై మూడు వేల తొంభై మూడు రూపాయల ఇరవై ఒక్క పైసా మాత్రమే) మరియు ఒప్పందం చేసుకున్న రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : శ్రీ గోపిశెట్టి సాయి కృష్ణ గారి పేరిట ప్రకాశం జిల్లా, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, కొప్పోలు, కార్తికేయ నగర్, కొత్తపట్నం రోడ్డు, కొప్పోలు గ్రామ సర్వే నెం. 564 వద్ద మొత్తం 473.77 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము నందు నిర్మించిన ఎస్.రాంబాబు టవర్స్ నందు అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 40.00 చ॥గ॥ల ఆస్తితో పాటు బిల్ట్ అప్ ఏరియా 1150 చ॥అ॥లు (990 చ॥అ॥లు ఫ్లింత్ ఏరియా, 100 చ॥అ॥ల కామన్ ఏరియా మరియు 60 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియా) విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం. 103కి చెందిన సెమీ ఫినిస్డ్ నివాస ఫ్లాట్. **స్థలమునకు హద్దులు : తూర్పు :** ఇదే సర్వే నెంబర్‌కి చెందిన మిగిలిన ఆస్తి, **దక్షిణం :** మన్నెం శేషమ్మ, వెంకట సురేష్ బాబు మరియు ఉల్లంగుల భారతి గార్లకి చెందిన ఆస్తి, **పడమర :** 30 అ॥ వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** సింగరాజు శ్రీలక్ష్మి గారి ఆస్తి, **రెసిడెన్షియల్ ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** కారిడార్, లిఫ్ట్ మరియు మెట్లు, **దక్షిణం :** ఖాళీ స్థలము, **ఉత్తరం :** ఖాళీ స్థలము, **పడమర :** ఖాళీ స్థలము. డాక్యుమెంట్ నెం. 3237/2017, తేది : 19-05-2017, ఒంగోలు ఎస్.ఆర్.ఓ.

రిజర్వు ధర : రూ. 19,35,000/- ధరావత్తు : రూ. 1,93,500/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 19,350/-

3) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1. మెస్సర్స్ కె.యం.ఎల్. షాపింగ్ మాల్, డి.నెం. 37/1/187(4), శ్రీ బాలాజీ మార్కెట్ కాంప్లెక్స్ ఎదురుగా, అద్దంకి బస్టాండ్ సెంటర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఎపి - 523001. **2) మెస్సర్స్ వెన్నెల ఎలక్ట్రానిక్స్,** కె.యం.ఎల్. షాపింగ్ మాల్ ప్రక్కన, శ్రీ బాలాజీ మార్కెట్ కాంప్లెక్స్ ఎదురుగా, అద్దంకి బస్టాండ్ సెంటర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఎపి - 523001. **హామీదారులు : 1) శ్రీ కుర్రి కృష్ణారెడ్డి,** తండ్రి : వెంకటరెడ్డి, డి.నెం. 37-1-158(21), 1వ లైన్, మహేంద్రనగర్, ఒంగోలు. **2) శ్రీమతి కుర్రి వెంకటలక్ష్మి,** భర్త : కుర్రి కృష్ణారెడ్డి, డి.నెం. 37-1-158(21), 1వ లైన్, మహేంద్రనగర్, ఒంగోలు. **3) శ్రీ కుర్రి బ్రహ్మానందరెడ్డి,** తండ్రి : వెంకటరెడ్డి, 37-1-108 (48) 3వ లైన్, భాగ్యనగర్, ఒంగోలు. **4) శ్రీమతి వి. వెంకట శేషమ్మ,** భర్త : రాజశేఖరరెడ్డి, డి.నెం. 37-1-158 (19), గోపాలనగరం, ఒంగోలు.
బకాయి మొత్తం : ది. 30-06-2014 నాటికి రూ. 7,97,05,957.69/- (అక్షరాలా ఏడు కోట్ల తొంభై ఏడు లక్షల ఐదు వేల తొమ్మిది వందల యాభై ఏడు రూపాయల అరవై తొమ్మిది పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం ది. 30-06-2014 నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : ఐటమ్ -1 : ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, మహేంద్రనగర్ 1వ లైన్, వార్డు నెం. 5, బ్లాక్ నెం. 1, సమీప డోర్ నెం. 39-8-21 (9), బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ ఎదురుగా, వినాయక గుడి రోడ్డు ఎదురుగా, విజేడమ్ స్కూల్ ప్రక్కన, ఎస్.నెం. 3/2 వద్ద 120 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి గ్రౌండ్, ఫస్ట్ & సెకండ్ ఫ్లోర్ ఆర్.సి.సి. రూఫ్ రెసిడెన్షియల్ బిల్డింగ్. **హద్దులు : తూర్పు :** కాయల సుబ్బమ్మ, కావూరి వెంకటేశ్వరరెడ్డి గార్ల ఆస్తి, **దక్షిణం :** బీనికల వెంకటరత్నం గారి ఆస్తి, **పడమర :** మున్సిపల్ బజారు కొంత వరకు మరియు కుర్రి వెంకట లక్ష్మి, **ఉత్తరం :** చెర్రెడ్డి కృష్ణారెడ్డి. (సేల్ డీడ్ నెం. 1558/2008, తేది : 12-03-2008. ఒరిజినల్ రిజిస్టర్డ్ రెక్టిఫికేషన్ డీడ్ నెం. 2166/2008, తేది : 02-04-2008)
ఐటమ్ -2 : ఒంగోలు, ఒంగోలు మున్సిపాలిటీ, మహేంద్రనగర్ 1వ లైన్, బ్లాక్ నెం. 1, వార్డు నెం. 5, టి.ఎస్.నెం. 3/2 వద్ద 160 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము. **హద్దులు : తూర్పు :** బాషా గారికి చెందిన భూమి, **దక్షిణం :** పల్లప్రోలు సుబ్బయ్య, **పడమర :** కుర్రి కృష్ణారెడ్డి, **ఉత్తరం :** ఆదం సతి. (సేల్ డీడ్ నెం. 1124/2005, తేది : 18-02-2005)

రిజర్వు ధర : రూ. 94,11,000/- ధరావత్తు : రూ. 9,41,100/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 94,110/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్ సైట్ : **https://www.unionbankofindia.co.in /auction-property/view-auction-property.aspx** నందు చూడగలరు. అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం **Mail ID: arb.vijayawada@unionbankofindia.bank** లలో సంప్రదించవచ్చు.

తేది : 08-10-2025 **అధీకృత అధికారి,**
ప్రదేశం : విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ**

CHANGE OF SURNAME
I,KONDA JYOTHI SWARUPA MANIKYAM
W/o.KANAMARLAPUDI MOHAN KUMAR(Old Name)
Resident of35-1-48/21/Flat 302,BRN lakshmi villa,
Devudu cheruvu park back side,ongole
Prakasam District, Andhra Pradesh.
I have changed my surname as
KANAMARLAPUDI JYOTHI SWARUPA MANIKYAM
W/o.KANAMARLAPUDI MOHAN KUMAR(New Name)
Hence after my surname known as
KANAMARLAPUDI JYOTHI SWARUPA MANIKYAM
W/o.KANAMARLAPUDI MOHAN KUMAR(New Name)

CHANGE OF NAME
I, PUTTA SREENIVASA RAO
S/o. PUTTA SUBBA RAO(Old Name)
Resident of wo.9,Flat-001,Sanjeev Shine APT,Munireddy
Layout,Kadubisanahalli,Bengaluru-560103,Karnataka.
I have changed my name as
PUTTA SRINIVASA RAO
S/o.PUTTA SUBBA RAO(New Name)
Hence after my name know as
PUTTA SRINIVASA RAO
S/o.PUTTA SUBBA RAO(New Name)
will be applicable for all purpose

Section 50 cpc Notices

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EANo : 68/2025 in
EP No : 33/2024 in
O.S No : 75/2017

కందిమళ్ల శ్రీనివాసరావు ....Petitioner/DHR
V/s
అంబటి వీరనారాయణ (Died) వగైరాలు
.....Respondents

To

R4) అంబటి .శిరీషా
D/o (లేటు) వీరనారాయణ
R/o. ఇడుపులపాడు (V)
(Parchoor DMC)

పై నెంబరు అమలు దావాలోని EA No : 68/2025లో Sec 50cpc నోటీసులు మీకు ఎన్ని సార్లు పంపినను జారీ కానందున, శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పై నెంబరు EA No : 68/25 పిటీషను మీహాజరు నిమిత్తం ది:14-10-2025 నకు వాయిదా అయి వున్నది. కావున పైన ఉదహరించిన మీరు పై కోర్టు నందు ది:14-10-2025న ఉదయం గం.10:30ని.లకు హాజరు అయి మీవాదనను దాఖలు చేసుకొనని యెడల మీపరోక్షమున తీర్మానము జరుగునని ఇందుమూలంగా తెలియపరచడమైనది.

వాయిదా తేది. 14-10-2025

ఇట్లు
కొల్లా నరేంద్ర కుమార్
DHR తరుపు న్యాయవాది
Coll No :9440638201

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A 894/2023 in I.A 1164/2019 in I.A 893/2023 in O.S.496/2019

కాటసాని వెంకటేశ్వర రెడ్డి చనిపోతే వారసులు
కాటసాని అంకమ్మ మరియు ఇతరులు
.. పిటిషనర్స్/ వాదులు
యెదరి
కాటసాని వెంకటమ్మ మరియు ఇతరులు
....రెస్పాండెంట్స్/ప్రతివాదులు

టు,

4,5వ రెస్పాండెంట్స్ / ప్రతివాదుల చిరునామా

D4)చంటి నాగమణి భర్త వెంకట రామిరెడ్డి,
హౌస్ నెం: 4-8-103, కరణం స్ట్రీట్,
కొరిటపాడు, గుంటూరు జిల్లా.

D5)కాటసాని కిరణ్ కుమార్ తండ్రి భాస్కర్ రెడ్డి,
హౌస్ నెం: 4-8-11, స్టేషన్ రోడ్డు,
గిద్దలూరు టౌన్, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావా మరియు పిటిషన్‌లో మీపై పరిహారం కొరకు దాఖలు చేసి యున్నందున, మీకు నోటీసు నిమిత్తము 14-10-2025 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 14-10-2025 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావా మరియు పిటిషన్ ను విమర్శించి తీర్మానించ బడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ: 14-10-2025

ఇట్లు
కాకునూరి హిమశేఖరరెడ్డి,
పిటిషనర్స్ పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

ప్రజాశక్తి
సోమవారం 13 అక్టోబర్ 2025

తీరంలో ఘోరం..

- వాడరేవులో రెండు చోట్ల ఐదుగురు విద్యార్థుల గల్లంతు
- ముగ్గురు విద్యార్థులు మృతి
- ఇద్దరి కోసం కొనసాగుతున్న గాలింపు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ
- మృతదేహాలు ఏరియా వైద్యశాలకు తరలింపు

ప్రజాశక్తి-చీరాల

ఆదివారం నాడు వాడరేవు తీరంలో మృత్యు ఘోష వినిపించింది. అప్పటి వరకు తమతో సందడి చేసిన స్నేహితులను రాకాసి అలలు మింగేయడంతో యువకులు, కుటుంబసభ్యుల రోదనలతో తీరం శోకసంద్రమైంది. చీరాల మండలం, వాడరేవు సముద్ర తీరంలో మస్తాన్ రెడ్డి గెస్ట్ హౌస్ సమీపంలో ఆదివారం జరిగిన రెండు వేర్వేరు ఘటనల్లో ముగ్గురు మృతిచెందారు. మరో ఇద్దరు గల్లంతయ్యారు. ఓ ఘటనలో ముగ్గురు అమరావతి విట్ యూనివర్శిటీకి చెందిన ఎంటెక్ విద్యార్థులు మతి చెందగా, మరో ఘటనలో చీరాల ప్రాంతానికి చెందిన వడ్డెర సంఘంలో నివాసం ఉంటున్న ఇద్దరు విద్యార్థులు గల్లంతయ్యారు. వీరి కోసం పోలీసులు మత్స్యకారుల సాయంతో గాలిస్తున్నారు.

యువకుల మృతదేహాలు

గుంటూరు జిల్లా, అమరావతి విట్ యూనివర్శిటీలో శ్రీ సాకేత్, (19), సాయి మణిదీప్ (18), జీవన్ సాత్విక్ (20), మరో నలుగురు ఎంటెక్ చదువుతున్నారు. వీరంతా ఆదివారంనాడు సెలవు దినం కావడంతో సముద్ర స్నానం చేసేందుకు వాడరేవు సముద్ర తీరానికి చేరుకున్నారు. సముద్ర స్నానాలు చేస్తున్న సమయంలో అలలు ఒక్కసారిగా పెరగడంతో శ్రీ సాకేత్, మణిదీప్, జీవన్ సాత్విక్ అలల తాకిడికి గురయ్యారు. విషయం గమనించిన మరో ముగ్గురు స్నేహితులు వారిని కాపాడే ప్రయత్నం చేస్తున్న సమయంలో వారు కూడా అలలు తాకిడికి గురవుతుండగా విషయం గమనించిన మెరైన్ పోలీసులు వెంటనే స్పందించి ఆ ముగ్గురినీ కాపాడారు. అయితే ఆ పాటికే ముగ్గురు విద్యార్థులు గల్లంతు కాగా కొద్దిసేపటికి వారు విగతజీవులయ్యారు. వారి మతదేహాలు తీరం ఒడ్డుకు కొట్టుకొచ్చాయి. అప్పటివరకు తమతో ఉన్న స్నేహితులు తమ కళ్ల ముందే విగతజీవులై.. ఉండటంతో స్నేహితులందరూ కన్నీటిపర్యంతమయ్యారు.

అక్క పెళ్లి కోసం వచ్చి..

అక్క పెళ్లి కోసం స్నేహితులను పిలిపించుకొని సరదాగా గడిపిన తమ్ముడు, మరో యువకుడు సముద్ర స్నానాల కోసం వచ్చి.. వాడరేవు తీరంలో గల్లంతయ్యాడు.

మెరైన్ సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ

సంఘటన స్థలంలో విలపిస్తున్న బంధువులు

వేటపాలెం మండలం, కొత్తపేట పంచాయతీ వడ్డెర సంఘంలో నివాసం ఉంటున్న వసంతరావు, సునంద దంపతుల కుమారుడు వచ్చిన షారోన్ (19) రాజమండ్రిలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అదే ప్రాంతానికి చెందిన ప్రసాద్, మాధవి దంపతుల కుమారుడు గౌతమ్ కృష్ణప్రసాద్ (15) కొత్తపేట జడ్పీ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్నాడు. షారోన్ తన అక్క వివాహానికి తాను చదువుతున్న కళాశాల విద్యార్థులతో శనివారం హాజరయ్యారు. వివాహం అనంతరం సోమవారం విద్యార్థులందరూ కళాశాలకు తిరిగి వెళ్లాల్సి ఉండగా స్నేహితులతో సరదాగా గడిపేందుకు సముద్రతీరంకు చేరుకున్నారు. కాగా సముద్ర స్నానాల సమయంలో అలలు ఒక్కసారిగా ఉధృతంగా ఎగిసి పడటంతో పదోతరగతి విద్యార్థి గౌతమ్ కృష్ణ ప్రసాద్, బీటెక్ విద్యార్థి షారోన్ ఇద్దరూ ఒక్కసారిగా అలలు తాకిడికి గురయ్యారు. స్నేహితులు అందరూ పెద్దగా కేకలు వేసి కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ రాకాసి అలలు వారిని మింగేశాయి. విషయం గమనించి మెరైన్ పోలీసులు కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు తీరం వద్దకు చేరుకొని బోరున వినిపించారు. పోలీసులు మత్స్యకారులతో కలిసి గల్లంతైన విద్యార్థుల కోసం గాలిస్తున్నారు.

పోలీసులను అప్రమత్తం చేసిన ఎస్పీ

విషయం తెలుసుకున్న ఎస్పీ ఉమామహేశ్వరరావు హుటాహుటిన వాడరేవు సముద్రతీరంకు చేరుకున్నారు. ప్రమాదానికి గల కారణాలను మెరైన్ పోలీసులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గల్లంతైన విద్యార్థుల ఆచూకీ వెంటనే కనిపెట్టాలని సంబంధిత శాఖ సిబ్బందిని ఆయన ఆదేశించారు. తీరం వద్దనే ఉండి పోలీసులను,గజ ఈత గాళ్ళను అప్రమత్తం చేశారు. మతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు.

గోడౌను నుంచి వస్తున్న పొగ

పొగాకు కంపెనీలో ఆరని మంటలు

కాలి బూడిదైన కోట్ల విలువైన పొగాకు

కారణం తెలియక అధికారుల సతమతం

ప్రజాశక్తి-శింగరాయకొండ

కాలి బూడిదైన పొగాకు

శింగరాయకొండలోని బెల్లం కోటయ్య పొగాకు కంపెనీలో చెలరేగిన మంటలు ఆదివారం కూడా కొనసాగుతూనే ఉన్నా యి. కోట్ల రూపాయలు విలువైన పొగాకు కాలిపోయింది. శుక్రవారం తెల్లవారుజామున మొదలైన ఈ మంటలు ఆదివారం సాయంత్రం వరకు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ ప్రమాదానికి కారణాలు మాత్రం ఇంకా తెలియలేదు. మంటలు ఆరిపోయిన తర్వాతనే ప్రమాదం ఎలా జరిగిందనేది అంచనా వేస్తామని అధి కారులు చెబుతున్నారు. షార్ట్ సర్క్యూటా లేక మరేదైనా కార ణాలు ఉన్నాయనేది తెలియాల్సి ఉంది. గత మూడు రోజులుగా ఐదు ఫైర్ ఇంజన్లు నిరంతరం మంటలను ఆర్పేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ మంటలు అదుపులోకి రాలేదు. ఇప్పటికే రెండు గూడెంలలో పొగ వ్యాపిస్తూనే ఉంది.

చెక్కు అందజేస్తున్న మంత్రి స్వామి

బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి-టంగుటూరు

ప్రమాదంలో మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల బీమా చెక్కు మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు టీడీపీ అండగా ఉంటుందన్నారు. పొన్నలూరు మండలం తిమ్మపాలెం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త మాధవ నోసినా కుటుంబ సభ్యులకు ఆదివారం తూర్పునాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో కార్యకర్తల సంక్షేమ బీమా రూ.5 లక్షల చెక్కును మంత్రి డాక్టర్ స్వామి అందజేశారు. ఈ ఈ సందర్భంగా కార్యకర్త మాధవ నోసినా కుటుంబ సభ్యులు సీఎం చంద్రబాబుకు, మంత్రులు నారా లోకేష్, డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి స్వామికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈతకు వెళ్లి యువకుడు మృతి

ప్రజాశక్తి-తాళ్ళూరు

నివాళులర్పిస్తున్న జాలిరెడ్డి

సాగర్ చెరువులో ఈతకు వెళ్లి సుడిగుండంలో చిక్కుకుని యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని శివరాంపురం గ్రామంలో ఆదివారం జరిగింది. గ్రామానికి చెందిన ఏసీ మెకానిక్‌గా గుమ్మడి సన్నీ (23) ఆదివారం కొంతమంది స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లాడు. కాలువలో సుడిగుండంలో చిక్కుకొని మృతి చెందాడు. సన్నీకి తల్లిదండ్రులతో పాటు భార్య ఉన్నారు. సంవత్సరం క్రితం వివాహం అయింది. దీంతో బంధువులు రోదనలు మిన్నంటాయి. గ్రామంలో విషాదఛాయలు అలుముకొన్నాయి.

హనీట్రాప్‌తో రూ.11.20 లక్షలు వసూలు

సంగారెడ్డి పోలీసుల అదుపులో యువకులు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మార్కాపురం పట్టణంలో హనీ ట్రాప్ కలకలం రేపింది. తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి సీసీయస్‌కు చెందిన పోలీసులు ఆదివారం మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్ వచ్చి పట్టణానికి చెందిన పలువురిని అదుపులోనికి తీసుకున్నారు. వివరాల మేరకు.. సంగారెడ్డి జిల్లా హుత్సూరా పోలీసు స్టేషన్ పరిధిలోని కోనంపేట గ్రామానికి చెందిన మనోజ్ కుమార్ అనే యువకుడికి న్యూడ్ కాల్స్ చేసి కాల్ సంభాషణలు, అశ్లీల చిత్రాలు, వారిద్దరి మధ్య జరిగిన అసభ్య వాట్సప్ సంభాషణలు యువకుడికి పంపించి బ్లాక్ మెయిల్ చేసి ఇప్పటివరకు రూ.11.20 లక్షల రూపాయలు కాజేశారు. ఇంకా డబ్బులివ్వాలని లేదంటే ఫోటోలను సామాజిక మాధ్యమాల్లో పెడతానని బెదిరించడంతో ఆ యువకుడు ఆత్మహత్యకు యత్నించాడు. దీంతో తల్లిదండ్రులు కుమారుని ఆత్మహత్యాయత్నానికి గల కారణగాలను తెలుసుకుని హుత్సూర్ పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేశారు. వెంటనే కేసు నమోదు చేసిన సంగారెడ్డి జిల్లా సీసీయస్ పోలీసులు విచారణ అధికారిగా సీఐ రామానాయుడు నియమించారు. కేసు విచారణలో ఈ మొత్తం ఎపిసోడ్‌కు కారణమైన సంజయ్‌ను అదుపులోకి తీసుకునేందుకు సిఐ రామానాయుడు ఆధ్వర్యంలో సిసిఎస్ పోలీసు బృందం ఆదివారం మార్కాపురం పోలీసుస్టేషన్‌కు చేరుకున్నారు. స్థానిక పోలీసుల సహాయంతో పట్టణ వాసి సంజయ్ పాటు మరికొంతమందిని యువకులను అదుపులోనికి తీసుకుని విచారిస్తున్నారు. సంజయ్ తన ఫోన్ పే తోపాటు తనమిత్రులకు చెందిన 5 మందికి ఫోన్‌పే ద్వారా డబ్బులు వేయించుకున్నట్లు గుర్తించిన సిసిఎస్ పోలీసులు ఈ కేసుపై మరింత లోతుగా విచారణ చేస్తున్నారు.

ప్రభుత్వం చొరవ చూపేనా..?

గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హామీతో ఫ్యాక్టరీ యజమానుల్లో ఆశలు

12వ రోజు కొనసాగిన ఫ్యాక్టరీ యజమానుల సమ్మె

ప్రజాశక్తి-చీమకుర్తి

సోమవారం రాష్ట్ర భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపు కోసం, ఆయన చేసే పరిష్కారం కోసం గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు ఎదురుచూస్తున్నారు. గత 12 రోజులుగా గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు ఫ్యాక్టరీలు మూత వేసి సమ్మె చేస్తున్న సంగతి పాఠకులకు తెలిసిందే. సీనరేజీ వసూలు ఏఎంఆర్ ప్రైవేట్ సంస్థకు ప్రభుత్వం అప్పగించిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన సీనరేజీతోపాటు ఏఎంఆర్ సంస్థకు అదనంగా నయా పైసా కూడా చెల్లించమని ఫ్యాక్టరీ యజమానులు ఖరాఖండిగా తేల్చి చెప్పారు. ఈ నేపథ్యంలో ఏఎన్ఆర్ సంస్థ ప్రతినిధులకు ఫ్యాక్టరీ యజమానులకు జరిగిన చర్చలు విఫలమయ్యాయి. అటు ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులు స్వస్థలాలకు వెళ్ళిపోతున్నారు. ఇటు ఫ్యాక్టరీ యాజమాన్యం ఫ్యాక్టరీలు మూతపడటంతో ఈఎంఐలు, కార్మికుల వేతనాలు, కరెంటు బిల్లులు కట్టలేక అల్లాడుతున్నారు. 12 రోజులుగా ఫ్యాక్టరీ యజమానులు సమ్మె చేస్తున్న, కార్మికులు పనులు లేక అల్లాడుతున్న పట్టించుకున్న అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు గాని లేరు. మరోవైపు ఏఎంఆర్ సంస్థ ప్రతి క్వారీ, కంకర మిల్లులు, జంక్షన్లో సెంటర్లలో చెక్‌పోస్టు బాక్సులను ఏర్పాటు చేసింది. వాటికి సీసీ కెమెరాలు బిగించారు. గత రెండు రోజులుగా చెక్‌పోస్టులో సిబ్బందిని ఏర్పాటు చేసి వారు నిత్యం అక్కడే ఉండి, గ్రానైట్ వాహనాలను పరిశీలిస్తూ, వాహనాల వివరాలను నమోదు చేస్తూ శిక్షణ పొందుతున్నారు. ఏఎంఆర్ ప్రతినిధులు ఎప్పుడు పని ప్రారంభించమంటే అప్పుడు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా 30 వేలకు పైగా ప్రత్యక్షంగా పరోక్షంగా కార్మికులు, ఉద్యోగులు ఆధారపడి జీవిస్తున్న

ఏఎంఆర్ సంస్థ ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ బాక్స్

గ్రానైట్ పరిశ్రమను ఆదుకోవాలని ఆలోచన లేకపోవడం శోచనీయం. గెలాక్సీ గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు అటు ప్రజాప్రతినిధులను, మైనింగ్ అధికారులను కలిసి పరిశ్రమను ఆదుకోవాలని, రాయల్టీ వసూలు ప్రైవేటు సంస్థకు అప్పగించరాదని విన్నపాలు చేశారు. శనివారం రాష్ట్ర మంత్రివర్యులు డోలా వీరాంజనేయ స్వామి, భూగర్భ గనుల శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర లను కలిసి తమ కష్టాలను, రాయల్టీ వసూలు ప్రైవేట్ సంస్థకు అప్పగించడం వల్ల వచ్చే నష్టాలను విన్నవించుకున్నారు. స్పందించిన రాష్ట్ర భూగర్భగనుల శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర సమస్యను సావధానంగా విని సోమవారం సాయంత్రంలోపు ఎఎంఆర్ సంస్థతోనూ, మైనింగ్ అధికారులతోనూ చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో సోమవారం మంత్రి కొల్లు రవీంద్ర పిలుపు కోసం, ఆయన చూపే పరిష్కారం కోసం గ్రానైట్ యజమానులు కళ్ళల్లో ఒత్తులు వేసుకుని ఎదురు చూస్తున్నారు. యజమానులకు కార్మికుల సమస్య ఒకవైపు, ఏఎంఆర్ సమస్య మరోవైపు ఊపిరాడనీయకున్నాయి. ఉన్న కార్మికులు వెళ్ళిపోతే మొదటికే మోసం వస్తుందని, కట్టాల్సిన బకాయిలు రెట్టింపు అవుతాయని యజమానులు అల్లాడుతున్నారు. సోమ, మంగళవారాల వరకు ఎదురు చూస్తామని అప్పటిలోగా సమ్మె ఆగకపోతే తాము స్వస్థలాలకు వెళ్ళిపోతామని కార్మికులు ఖరాఖండిగా తేల్చి చెబుతున్నారు. ఇప్పటికైనా గ్రానైట్ పరిశ్రమను ఆదుకోవాలని యజమానులు కోరుతున్నారు. రాష్ట్ర భూగర్భశాఖా మంత్రి కొల్లు రవీంద్ర చూపే చొరపై, పరిష్కారంపై యజమానులు గంపెడాశతో సోమవారం కోసం ఎదురుచూస్తున్నారు.

శుభలేఖను అందిస్తున్న నరేంద్ర వర్మ

చంద్రబాబుకు శుభలేఖ అందజేసిన నరేంద్రవర్మ

ప్రజాశక్తి - బాపట్ల

శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తనయుడు రాకేష్ వర్మ వివాహ ఆహ్వాన పత్రికను సిఎం చంద్రబాబు నాయుడుకు ఆదివారం అందజేసి సాదరంగా ఆహ్వానించారు. నవంబర్ 11న మంగళగిరి సికె కన్వెన్షన్ హాల్లో జరిగే వివాహ వేడుకకు కుటుంబ సమేతంగా హాజరు కావాలని చంద్రబాబుకు ఆహ్వాన శుభలేఖ అందజేశారు.

రమేష్ కుటుంబ సభ్యులతో మంత్రి రవికుమార్

మంత్రి గొట్టిపాటి పరామర్శ

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణ, గ్రామీణ ప్రాంతంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదివారం పర్యటించారు. పట్టణంలోని 2వ వార్డులు సంధిరెడ్డి రమేష్ కుమారుడు వివాహం ఇటీవల జరగగా వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని వెంపరాలలో కొండ హనుమంతరావు భార్య అనంతలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నాగిని రామకృష్ణ, సందిరెడ్డి శ్రీనివాసరావు, సందిరెడ్డి రమేష్, విద్యుత్ డిఈ నల్లూరి మస్తానరావు పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

యద్దనపూడి : మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మండల కేంద్రమైన యద్దనపూడిలో ఆదివారం పర్యటించారు. మాజీ ఉపసర్పంచ్ పెంట్యాల శ్రీరామమూర్తి మనుమరాలు వివాహం ఇటీవల జరిగింది. వారి ఇంటికి వెళ్ళి వివాహమైన అమ్మయి తల్లిదండ్రులు పెంట్యాల ప్రతాప్, అరుణ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. బోడపాటి సుబ్బారావు ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి విశ్రాంతి తీసుకుంటుండగా ఆయన ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మద్దినేని సుబ్బారావు ఇంటికి వెళ్ళి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మంత్రితో పాటు పెద్దలు జాగార్ల మూడి శ్రీను, గొట్టిపాటి చిట్టి, కందుల హరి పాల్గొన్నారు.

నేడు వైసిపి ధర్నా

ప్రజాశక్తి - పర్చూరు

మాజీ సిఎం వైఎస్ జగన్ మోహనరెడ్డి ఆదేశాల మేరకు వైసిపి ఇన్‌ఛార్జి గాదె మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో 'రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని అరికట్టి, ప్రజల ప్రాణాలు కాపాడాలని, నకిలీ మద్యం దందాపై సీబీఐ దర్యాప్తు జరిగేలా చూడాలి' అని డిమాండ్ చేస్తూ స్థానిక ఎక్సైజ్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి సోమవారం నిరసన తెలుపనున్నట్లు వైసిపి మండల కన్వీనర్ కటారి అప్పారావు తెలిపారు. అనంతరం ఎక్సైజ్ అధికారికి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. నియోజకవర్గంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

ట్రంప్ సుంకాలపై సిపిఎం నిరంతర పోరు

సిపిఎం జిల్లా సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఆంద్ర మాల్యాద్రి

ప్రజాశక్తి - బాపట్ల



మాట్లాడుతున్న ఆంద్ర మాల్యాద్రి

భారతదేశాన్ని బెదిరించే విధంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన సుంకాలపై సిపిఎం నిరంతర పోరు కొనసాగిస్తుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆంద్ర మాల్యాద్రి అన్నారు. స్థానిక ప్రజాసంఘాల జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన సిపిఎం సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతదేశ ఉత్పత్తులపై అమెరికా 50శాతం పన్ను విధిస్తూ ఏకపక్షంగా ప్రకటించడం దారుణమన్నారు. రష్యా నుండి చమురు కొనుగోలు చేస్తున్నామని అదనంగా మరో 25శాతం పన్ను విధించడం సార్వభౌమ త్వానికి గొడ్డలిపెట్టు వంటిదన్నారు. దానికి ధీటుగా జవాబు ఇవ్వడంలో కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. అనేక చిన్న దేశాలు చూపిన ధైర్యాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం చూపలేకపోవడం సిగ్గుచేటని అన్నారు. సుంకాల పెంపుతో రాష్ట్రంలో ఆక్వా, ఆభరణాలు, ఆటోమొబైల్ తయారీ రంగాలపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. ఉన్నత చదువుల అనంతరం ఉపాధి కోసం అమెరికా వెళ్లాలనుకునే వారికి ఇవి తీవ్ర ఆటంకంగా మారాయని అన్నారు. సిఎం చంద్రబాబు పదేపదే అమెరికాలోని సిలికాన్ వ్యాలీలో అంతా తెలుగువారే ఉన్నారని చెప్తుంటారని, అయితే హెచ్1బి వీసాలపై విధించిన ఆంక్షలపై మాత్రం నోరుమెదపడంలేదని అన్నారు. భారతీయ సినీ రంగంపై అమెరికా నూరు శాతం పన్ను విధించిన విషయాన్ని గుర్తు చేశారు. దానిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాట్లాడే స్థితిలో లేవన్నారు. అమెరికా ఎగుమతి చేస్తున్న వాటిపై మన దేశం పన్ను ఎత్తివేయాలని ఒత్తిడి తేవడం దుర్మార్గం అన్నారు. ఇదే జరిగితే మొక్కజొన్న, పాడి, వ్యవసాయ ఉత్పత్తులు చేసే రైతులకు తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. దీనిపై టిడిపి, జనసేనలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న వైసిపి ఉలుకుపలుకూ లేకుండా ఉండడం సరికాదన్నారు. బిజెపికి అడగకుండానే మద్దతిచ్చే జగన్ ఈ విషయంలో ఎందుకు స్పందించడం లేదని అన్నారు. సమావేశానికి సిపిఎం జిల్లా నాయకులు టి కృష్ణమోహన్ అధ్యక్షత వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ ఈ నెలలో భట్టిప్రోలు, కొల్లూరు మండలాల్లో కృష్ణానది వరదలకు నష్టపోయిన పంట పొలాలకు పెట్టుబడులు ఎక్కువగా అయినందువల్ల గతంలో కంటే ఈ ఏడు నష్టపరిహారం పెంచి ఇవ్వాలని కోరారు. అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల్లో రైతుల వద్ద ఉన్న నల్లబర్లి పొగాకును వెంటనే కొనుగోలు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే అన్నదాత సుఖీభవ కౌలు రైతులకు అందే విధంగా కృషి చేయాలన్నారు. లేని పక్షంలో ఆందోళనలో చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ శ్రామికులకు ఈకేవైసీ చేయటం వల్ల భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. సమావేశంలో సిపిఎం నాయకులు సిహెచ్ మణిలాల్, సిహెచ్ మజుందర్, ఎన్ బాబురావు, పి కొండయ్య, ఎం ఆంజనేయులు, టి వెంకటేశ్వర్లు, వి వెంకటరామయ్య, బి అగస్టీన్, ఎం వసంతరావు పాల్గొన్నారు.

యూపిహెచ్‌సి ఉద్యోగులకు భద్రత కల్పించాలి

ప్రజాశక్తి - బాపట్ల

యుపిహెచ్‌సి యూనియన్ నూతన కార్యవర్గ సభ్యులు

పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని అర్బన్ ప్రైమరీ ఆరోగ్య కేంద్రాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె సింహాచలం కోరారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన యుపిహెచ్‌సి యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 12 యూపిహెచ్‌సిల ద్వారా పట్టణ ప్రాంతాల్లో పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మెరుగైన వేతనాలు, సౌకర్యాలు కల్పించాలని అన్నారు. హెచ్ఆర్ పాలసీ అమలు పట్ల రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేయడాన్ని యూనియన్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. రెండు దశాబ్దాలుగా యుపిహెచ్‌సిని ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, మెరుగైన వేతనాలు, సౌకర్యాలు కల్పించకుండా, నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వేతనాలు తగ్గిస్తూ ఈ ఏడాది జూన్ 6న ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 357 ద్వారా అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర కన్వీనర్ రాజా రత్నరాజు మాట్లాడుతూ యుపిహెచ్‌సి ఉద్యోగులు అధిక పనిబారంతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. ఐపిహెచ్ఎస్ ప్రకారం డీఎంఈ, ఎపి వివిపి, డిపిహెచ్ఎఫ్‌డబ్ల్యూ తరహాలో డీఎస్సీ, ఆర్ఓఆర్ ప్రకారం నియమితులై విధులు నిర్వహిస్తున్నప్పటికీ వేతనాల్లో వ్యత్యాసంతో అన్యాయానికి గురవుతున్నామని అన్నారు. వార్షిక ఇంక్రిమెంట్లు, పర్ఫామెన్స్ ఇంక్రిమెంట్స్, ఉద్యోగ విరమణ సౌకర్యాలు, పరస్పర ఒప్పందం, స్పష్టమైన ఖాళీల్లో బదిలీలు చేపట్టాలని అన్నారు. పట్టణాల్లో పేదల ఆరోగ్య సేవలు అందించడంలో విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి విజయ్ మాట్లాడుతూ యుపిహెచ్‌సి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ఉద్యోగులంతా ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు. సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు వై కేశవ, దేవ కుమార్, నరేంద్ర, జితేంద్ర, హరికృష్ణ, పావని, సునీత, హేమలత, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మ సిస్టులు పాల్గొన్నారు.

జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

యుపిఎస్‌సి ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నూతన అధ్యక్షులుగా వై కేశవరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఆనందబాబు, ప్రధాన కార్యదర్శి కె కిరణ్ కుమార్, కోశాధికారి కె ప్రకాశరావు, మహిళ విభాగం వర్కింగ్ అధ్యక్షులు పుష్ప రంజని, ఆర్గనైజింగ్ కార్యదర్శులు వైవిఎల్ఎన్ తిరుపతమ్మ, వినోద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సన్‌లైట్ సోలార్ ఎనర్జీ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - సంతమాగులూరు

సోలార్ ఎనర్జీ ప్రారంభిస్తున్న ఎఎంసి చైర్మన్ తేలప్రోలు రమేష్

ఇంధన ధరలు పెరుగుతున్న నేపథ్యంలో భావితరా లకు సోలార్ ఎనర్జీ అన్ని రంగాల్లో ప్రాముఖ్యం కానున్నదని ఎఎంసి చైర్మన్ తేలప్రోలు రమేష్ అన్నారు. మండలంలోని పుట్టావారిపాలెంలో సన్ లైట్ సోలార్ ఎనర్జీ టెక్నాలజీ కార్యాలయం టిడిపి నాయకులు చేవూరి వాసురెడ్డి, అట్లా పెద్దవెంకటరెడ్డి, ఏల్చూరు పిఎసిఎస్ అధ్యక్షులు నారదాసు శ్రీనుబాబుతో కలిసి ప్రారంభించారు. సూర్యఘర్ పథకం ద్వారా ప్రతి ఇంటికి సోలార్ వెలుగులు నింపాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రతి ఇంటికి రూపాయి ఖర్చు లేని సోలార్ ఎనర్జీ ప్రోత్సహించేందుకు సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గాన్ని సోలార్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు మంత్రి రవికుమార్ కృషి చేస్తున్నారని అన్నారు. మండలంలోని మామిళ్ళపల్లి, కుందుర్రు, బల్లికురవ మండలంలోని రామాంజనేయపురం పరిసర గ్రామాల్లో 1500 ఎకరాల విస్తీర్ణంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా సోలార్ పరికరాల ఉత్పత్తి కేంద్రాలు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు సోలార్ ఎనర్జీ సద్వినియోగం చేసుకొని విద్యుత్ భారం నుండి ఉపశమనం పొందాలని అన్నారు. ఒక్కో ఇంటి సోలార్ ఎనర్జీ కనెక్షన్‌కు రూ.60వేల నుండి రూ.78 వేల వరకు సబ్సిడీ ఇస్తుందన్నారు. సోలార్ సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన నాగమల్లి గురుమూర్తి, శ్రీనివాస్, బీదా వాసు, గండు రామిరెడ్డిని అభినందించారు. ఒక కిలో వాట్ నుండి వెయ్యి కీలో వాట్స్ వరకు విద్యుత్ ఉత్పత్తి పరికరాలు అమర్చగలరని తెలిపారు. తమ సంస్థ ద్వారా ఏర్పాటు చేసుకున్న సూర్యఘర్ లబ్ధిదారులకు పదేళ్లపాటు ఎటువంటి రుసుం లేకుండా ఉచిత సేవలు అందించనున్నట్లు తెలిపారు. సూర్యఘర్ ఎనర్జీ ప్లేట్లకు 25 ఏళ్ల సుదీర్ఘ గ్యారెంటీ ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం బ్రోచర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కుందుర్రు సొసైటీ అధ్యక్షులు కొప్పక కొండలు, సర్పంచి సన్నెబోయిన గురు యాదవ్, గుండపునేని రామకృష్ణ పాల్గొన్నారు.

బహుమతి అందుకుంటున్న లక్ష్మీ ప్రియ

రీసెర్చ్ సమ్మిట్‌లో ప్రథమ బహుమతి

ప్రజాశక్తి - పంగులూరు

విజయవాడ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ప్రతిష్టాత్మకంగా శుక్ర, శనివారాల్లో నిర్వహించిన రీసెర్చ్ స్కాలర్స్ 3వ సమ్మిట్‌లో పంగులూరుకు చెందిన బాచిన లక్ష్మీప్రియ ప్రథమ బహుమతి సాధించారు. ఆమె గ్రామానికి చెందిన బాచిన వెంకట సుబ్బారావు కుమార్తె. ఆయన ప్రస్తుతం మిలటరీలో పనిచేస్తున్నాడు. ఆమె ప్రస్తుతం విజయవాడలోని కెఎల్ యూనివర్సిటీలో కామర్స్‌లో పిహెచ్‌డి 3వ సంవత్సరం చదువుతుంది. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ నిర్వహించిన రిసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్‌కు హాజరయ్యారు. ఎఐ, పవర్ టెలిమేడిసిన్ ప్లాట్‌ఫామ్స్, హెల్త్ కేర్ వంటి అంశాలపై అనర్గళంగా మాట్లాడారు. ఆమెను ప్రథమ బహుమతి సాధించిన విజేతగా యూనివర్సిటీ ప్రకటించింది. అనంతరం బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఆమెను కెఎల్ యూనివర్సిటీ యాజమాన్యం, గ్రామానికి చెందిన పలువురు అభినందిస్తున్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధితో

పేదలకూ కార్పొరేట్ వైద్యం

- మెరుగైన వైద్యం కోసమే సంస్కరణలు

- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-అద్దంకి

ముఖ్యమంత్రి సహాయ నిధితో పేదలకు మరింత మెరుగైన కార్పొరేట్ వైద్యం అందుతుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా, అద్దంకిలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి గొట్టిపాటి ఆదివారం నాడు 124 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించిందన్నారు. అనారోగ్యానికి గురైతే అది కుటుంబ ఆర్థికస్థితిపై భారం పడుతుందన్నారు. పేదలకు అటువంటి ఆర్థిక పరమైన, ఇతర ఇబ్బందులు తొలగించేందుకే వైద్య, ఆరోగ్య శాఖలో సీఎం చంద్రబాబు అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు వివరించారు. రూ.69 లక్షల విలువైన చెక్కులను అందుకున్న లబ్ధిదారులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. అందరికీ మెరుగైన వైద్యం అందించేందుకు తీసుకొచ్చిన సంస్కరణలపై వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి మండిపడ్డారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచే కూటమిపై అక్కసు వెళ్లగక్కుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలోని వైద్య కళాశాలలను వేగంగా పూర్తి చేసేందుకు పీపీపీ విధానాన్ని తీసుకొచ్చారని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. వైద్య కళాశాలలు త్వరితగతిన పూర్తయితే మరింత ఎక్కువ మంది ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ చర్యలపై విష ప్రచారం చేయడమే కాకుండా.. పీపీపీ విధానంలో వైద్య కళాశాలలను నిర్మాణం చేసేందుకు ముందుకొచ్చే సంస్థలను కూడా జగన్ రెడ్డి బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు చేసిన విధంగానే ఇప్పుడు కూడా రాష్ట్రాన్ని జగన్ సర్వనాశనం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల

నగర అభివృద్ధికి సహకరించండి

- రోడ్డుకు అడ్డంగా ఉన్న స్తంభాలు తొలగించాలి

- ఆక్రమణల తొలగింపుకు చర్యలు

- అధికారులతో ఎమ్మెల్యే దామచర్ల

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగర అభివృద్ధికి వివిధ శాఖల అధికారులు సహకరించాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఆదివారం ఆర్ అండ్ బి, మున్సిపల్ కార్పొరేషన్, విద్యుత్ శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ ఒంగోలు నగర సుందరీకరణలో భాగంగా రోడ్ల విస్తరణ చేపడుతున్నామన్నారు. రోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఆయా ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి పనులలో రోడ్లకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన ఎపిసిపిడిసిఎల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ కట్టా వెంకటేశ్వరరావును ఆదేశించారు. వాటిని వేరే చోట ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఒంగోలు నగరంతోపాటు కొప్పోలు తదితర ప్రాంతాలలో ఆర్ అండ్ బి రహదారులను కొందరు ఆక్రమించుకున్నారని, వాటి తొలగింపుకు ఆ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా ట్రంక్ రోడ్డు విస్తరణలో భాగంగా అధికారులు సహకరించాలని కోరారు. ఒంగోలు నగరంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను ఎమ్మెల్యే దామచర్ల ఆదేశించారు. సమావేశంలో ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, ఎపిసిపిడిసిఎల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ కట్టా వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ హరిబాబు, రహదారులు, భవనాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

భారతీయం కళార్చన వార్షికోత్సవానికి ఆహ్వానం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రాచీన భారతీయ సంప్రదాయాలను, జానపద కళలతో, శ్రామిక జీవన సౌందర్యాన్ని రేపటి తరానికి చేరుస్తున్న భారతీయం సంస్థ కళార్చన 16వ వార్షికోత్సవాలకు ఎంట్రీలు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు ఈదర హరిబాబు తెలిపారు. వచ్చే జనవరి 18న ఒంగోలులో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి కోలాట ప్రదర్శనల పోటీలలో విద్యార్థుల విభాగంలో హైస్కూల్ విద్యార్థులు మాత్రమే పాల్గొనాలని, పెద్దల విభాగం (జనరల్) ఎవరైనా పాల్గొనవచ్చని తెలిపారు. కనీసం 40 మంది కళాకారులు పాల్గొనాలన్నారు. కోలాట ప్రదర్శనలో స్వాతంత్ర సమరయోధులు, సంస్కర్తల వేషధారణ ద్వారా ప్రత్యేక ఆకర్షణ కల్పించాలన్నారు. ఆర్కెస్ట్రా బృందానికి గురువుతో పాటు ఇద్దరు శిష్యులకు అవకాశం, మరియు బృందానికి నలుగురు సహాయకులు ఉండవచ్చని తెలిపారు. కొత్త రచనలు, దైవభక్తి పాటలతో పాటు దేశభక్తి, వ్యవసాయం, శ్రామిక జీవన సౌందర్యం వంటి అంశాలకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. ప్రాథమిక పరిశీలన డిసెంబరు 15 నుంచి 25 వరకు ప్రత్యక్షంగా ఉంటుందన్నారు. ఎంపిక ఫలితాలు డిసెంబరు 26న విడుదల చేస్తామన్నారు. కనీస ప్రదర్శన పారితోషికం ప్రతి విభాగానికి రూ.25,000 అందజేయనున్నట్లు తెలిపారు. కాగా విద్యార్థుల విభాగంలో ఉత్తమ ప్రదర్శనకు రూ. 50,000, ద్వితీయ ప్రదర్శనకు రూ.30,000, పెద్దల విభాగంలో ఉత్తమ ప్రదర్శనకు రూ.50,000, ద్వితీయ ప్రదర్శనకు రూ.30,000 అందిస్తామని చెప్పారు. దీనికి నవంబర్ 30 లోగా ఎంట్రీలు పంపుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు రుసుము రూ.500 చెల్లించాలన్నారు. సమాజం పేరు విభాగం వాట్సప్ నెంబర్: 8297312111, 9848910111 ద్వారా పంపవచ్చన్నారు.

ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

అడ్మిషన్ల కోసం

టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించడం తగదు..

నారాయణ విద్యాసంస్థ ఎదుట ఎస్ఎఫ్ఐ ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

నారాయణ విద్యాసంస్థల అడ్మిషన్ల కోసం చేపట్టిన టాలెంట్ టెస్ట్ నిర్వహణపై నిరసన వ్యక్తం చేస్తూ ఎస్ఎఫ్ఐ ప్రకాశం జిల్లా కమిటీ స్థానిక విద్యాసంస్థ యెదుట ధర్నా చేపట్టింది. ఆదివారం నాడు సంఘ జిల్లా కార్యదర్శి బండి వీరాస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా నాయకులు సిహెచ్.వినోద్ మాట్లాడుతూ, పేద విద్యార్థుల పట్ల నిర్దయకమైన విధానం అవలంబిస్తూ 100 రూపాయల ఫీజు వసూలు చేయడం, అత్యంత ప్రతిభ చూపిన విద్యార్థికి కోటి రూపాయలు ఇస్తామని ప్రచారం చేయడం హేతుబద్ధం కాదని ఆరోపించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న పురపాలక శాఖ మంత్రి నారాయణ ఇటువంటి టాలెంట్ టెస్టులు నిర్వహించడం సిగ్గుచేటు అని విమర్శించారు. పేద విద్యార్థులకు నిజమైన అవకాశాలను కల్పించాలంటే, విద్యాసంస్థల్లో కనీసం 10 శాతం సీట్లు ఉచితంగా కేటాయించాలని డిమాండ్ చేశారు జిల్లా విద్యాశాఖ అధికారులు నారాయణ విద్యాసంస్థలపై పట్టీపట్టనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై కేసు నమోదు చేయాలని, భవిష్యత్తులో ఈ టెస్ట్‌లను పునరావతం చేయాలని చూస్తే, ఎస్ఎఫ్ఐ తప్పనిసరిగా అడ్డుకుంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు విజయ్, పాండురంగారావు, సాయి, గంగాంజీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల సొగసు చూడతరమా.?

- భారీ వాహనాల వల్ల ఛిద్రమైన రోడ్లు

- రోడ్లపైకి చేరిన వర్షపు నీరు

- పట్టించుకోని కార్పొరేషన్ అధికారులు

- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు శివారు కాలనీలలో రోడ్ల పరిస్థితి సొగసు చూడతరమా అన్న చందంగా ఉంది. ఇటీవల కురిసిన వర్షాలకు వర్షపు నీరు రోడ్లపైకి చేరింది. పులి వెంకటరెడ్డి కాలనీ నుంచి కొప్పోలు వరకు నిర్మిస్తున్న కాల్వతో వర్షపు నీరు నిండి బయటకు రావటంతో సమీపంలోని నివాసులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పట్టించుకోకపోవటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షపునీటిలో రాకపోకలు సాగించాల్సిన దుస్థితి ఏర్పడింది.

ఒంగోలు నగరం, పులివెంకటరెడ్డి కాలనీ, ఇందిరమ్మ కాలనీ, ఇందిరా కాలనీ, రాజీవ్ కాలనీ, ఎన్టీఆర్ కాలనీలలో వర్షపు నీరు రోడ్లపైకి చేరింది. పులి వెంకటరెడ్డి కాలనీ నుంచి ఎన్టీఆర్ కాలనీ వరకు ఉన్న రహదారి భారీ వాహనాలతో ఛిద్రమైంది. దెబ్బతిన్న రహదారిపై గతంలో ప్యాచ్‌లు వేయటంతో భారీ వాహనాల రాకపోకలతో రోడ్లు ఛిద్రమై ఎటు చూసినా గుంతలు ఏర్పడ్డాయి. ఇందుకు తోడు కురుస్తున్న వర్షాలతో రహదారి మరింత దెబ్బతింది. రహదారి, భవనాల శాఖ, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఎలాంటి మరమ్మతులు చేయకపోవటం గమనార్హం. పులి వెంకట రెడ్డి కాలనీ నుంచి కొప్పోలు వరకు ప్రధాన కాల్వను నిర్మిస్తున్నారు. ఈ కాల్వ నిర్మాణం పులి వెంకటరెడ్డి కాలనీ నుంచి ఇందిరమ్మ కాలనీ వరకు పూర్తయింది. ఇటీవల

ఎఫ్‌సిఐ గోడౌన్ ఎదురుగా రోడ్డుపై నిలిచిన నీరు

కురిసిన వర్షాలతో నిర్మించిన కాల్వలోకి వర్షపు నీరు చేరింది. కాల్వ నిండటంతో వర్షపు నీరు రోడ్లపైకి చేరి బురదగా మారింది. ఈ బురద నీటిలోనే వాహనదారులు ప్రయాణాలు కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పండి. కొత్త బైపాస్ నుంచి కొప్పోలు వరకు ప్రధాన కాల్వ లేకపోవటంతో వర్షపు నీరు రోడ్లపైనే నిలిచిపోయింది. దీంతో స్థానిక కాలనీల వాసులు నడవటానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు స్పందించి రోడ్లపైన నిలిచిన నీటిని బయటకు పంపించాలని స్థానికులు కోరుతున్నారు.

వర్షం పడితే నడవటానికి ఇబ్బందులు

వి.విజయలక్ష్మి, ఇందిరమ్మ కాలనీ

ఇందిరమ్మ కాలనీలో వర్షం పడితే నడవటానికి ఇబ్బందిగా ఉంది. ప్రధాన కాల్వ నిర్మించటంతో నీరు నిండి రోడ్లపైకి వస్తుంది. ఈ వర్షపు నీటిని ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తొలగించాలి.

వాహన రాకపోకలకు కష్టం

ఆర్.శ్రీనివాసరావు, రాజీవ్ గృహకల్ప

ఒంగోలు శివారు కాలనీలలో రహదారి దెబ్బతినటంతో వాహనాల రాకపోకలకు కష్టంగా మారింది. రహదారి మొత్తం గుంతలమయంగా మారింది. ఈ విషయాన్ని కార్పొరేటర్‌కు చెప్పినా పట్టించుకోలేదు. అధికారులు రహదారి గుంతలు పూడ్చాలని కోరుతున్నా..

ఇందిరమ్మ కాలనీ వద్ద పరిస్థితి

రైల్వే ఫైఓవర్ వద్ద జలమయమైన రోడ్డు

దీపావళి మందుల షాపుల్లో చందోలు ఎస్‌ఐ తనిఖీలు

బాణాసంచా నిల్వ ఉంచితే చర్యలు

ప్రజాశక్తి - బాపట్ల

అనుమతి లేకుండా బాణాసంచా నిల్వ ఉంచిన విక్రేతలపై కఠిన చర్యలు తీసుకుంటామని చందోలు ఎస్‌ఐ ఎం శివకుమార్ హెచ్చరించారు. పిట్టలవానిపాలెం మండలంలో దీపావళి సందర్భంగా గత ఏడాది బాణాసంచా విక్రయించిన దుకాణాల్లో ఆయన ఆదివారం తనిఖీలు నిర్వహించారు. ముందస్తుగా బాణాసంచా సామాగ్రి తెచ్చి నిల్వ ఉంచితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఇటీవల బాణాసంచా తయారీ కేంద్రాల్లో జరిగిన అగ్ని ప్రమాదాల నేపథ్యంలో దీపావళికి ఒకటి, రెండు రోజులు ముందే తెచ్చుకోవాలని అన్నారు. అక్రమంగా బాణా సంచా తెచ్చి నిల్వ ఉంచితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

గోడౌనులో తనిఖీ చేస్తున్న ఇంకొల్లు సిఐ రమణయ్య

కారంచేడు : మండలంలోని స్వర్ణ, కారంచేడు గ్రామాల్లోని దీపావళి టపాసుల గోదాములను పోలీసులు, రెవెన్యూ అధికారులు ఆదివారం తనిఖీ చేశారు. ఇంకొల్లు సీఐ వైవి రమణయ్య గోదాముల్లో టపాసుల నిల్వ, భద్రతా ఏర్పాట్లు, అగ్నిమాపక పరికరాలు పరిశీలించారు. అనుమతుల మేరకే విక్రయాలు జరిపించాలని సూచించారు. భద్రతా ప్రమాణాలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులు ప్రమాదంలో పడకుండా అగ్ని ప్రమాద నివారణకు గోదాముల నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తనిఖీల్లో ఎఎస్‌ఐ శేషసాయి తోపాటు రెవెన్యూ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - వేటపాలెం

చీరాల వైకుంఠపురంలోని శ్రీరామకృష్ణ సేవాసమితి నందు ఆధ్యాత్మిక సాధనా కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. గత నెల 20న వివిధ సామాజిక సమస్యలు, పరిష్కార మార్గాలు అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. పందిళ్లపల్లి హైస్కూలుకు చెందిన పిట్టు పూజిత, మేడక చాతుర్య వ్యాసరచన (ఇంగ్లీష్ మీడియం) పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందారు. విజయవాడ రామకృష్ణ మఠం స్వామీజీ శితికంఠానందజీ ద్వారా బహుమతులు అందుకున్నారు. వక్తృత్వ (తెలుగు మీడియం) పోటీల్లో ప్రథమ స్థానం సాధించి, గత నెలలోనే బహుమతులు అందుకున్న వేటపాలెం బాలికోన్నత పాఠశాలకు చెందిన బొడ్డు సంకేత్ కుమార్ మరొకసారి స్వామి వివేకానంద చికాగో ఉపన్యాసాన్ని యథాతథంగా చక్కటి హావభావాలతో స్వామీజీ సమక్షంలో ప్రదర్శించి రూ.500 నగదు బహుమతి అందుకున్నారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు తలమల దీప్తి, దేవరకొండ సరోజిని, ఉపాధ్యాయులు బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించారు. వీరికి ఉమ్మిటి వేణుగోపాలరావు గైడ్ టీచరుగా వ్యవహరించారు.

మాజీ సర్పంచి సరోజిని మృతి

ప్రజాశక్తి - పర్చూరు

పర్చూరు గ్రామంకు చెందిన వైసిపి బీసీ నాయకులు, సాంస్కృతి, సాహిత్య అకాడమీ మాజీ డైరెక్టర్ యద్దనపూడి హరిప్రసాద్ తల్లి మాజీ సర్పంచ్ సరోజిని గత రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైసిపి ఇన్‌ఛార్జి గాదె మధుసూదనరెడ్డి సంతాపం తెలిపారు. ఆమె కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

రంగు మారిన నాగులచెరువు నీరు

- రూ.2.30 లక్షలతో చేసిన పనులు
- అయినప్పటికీ నీరు నిలబడిన దృశ్యం
- చెరువు కట్టపై తోలిన గ్రావెల్

ప్రజాశక్తి - ఇంకొల్లు

స్థానిక నాగుల చెరువు రక్షిత నీరు కలుషితమైంది. రంగు మారి ఆకుపచ్చగా మారింది. గత రెండు నెలలుగా నీరు కాలుష్యంతో చెరువులో ఉన్న చేపలు ప్రతిరోజు చనిపోతూ ఉన్నాయి. చేపలు చనిపోవటం వల్ల చేపలకు వైరస్ సోకి చనిపోతున్నాయని తెలిపారు. చెరువు చుట్టూ ప్రజలు నిత్యం ఉదయం, సాయంత్రం తిరుగుతూ ఉంటారు. చెరువు కట్ట నాలుగు వైపుల రహదారులుగా ఉండటంతో నిత్యం ప్రజలు పొలాలతోపాటు పనులపై సంచరిస్తూ ఉంటారు. చెరువు నీరు రంగు మారి చేపలు చనిపోవడంతో ప్రతిరోజు దుర్గంధం వెదజల్లుతుంది. చెరువు చుట్టూ ఉన్న నివాస గృహాల ప్రజలు దుర్గంధంతో ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులు చెరువు నీరు పాడై పోయిన నామమాత్రంగా చర్యలు చేపట్టుతూ ఉండటంపై గ్రామస్తులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే చెరువు అభివృద్ధి పేరుతో రూ.60 లక్షలతో పనులు నిర్వహించారు. ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో రూ.30 లక్షలతో చెరువుకు ఉత్తరం వైపు నుండి శుద్ధ బావి వరకు మురుగు కాలవ పేరుతో నిర్మాణం చేశారు. ఆ నిర్మాణం వలన చెరువుకు పెద్ద ప్రయోజనం కలగలేదు. క్షేత్రస్థాయిలో నష్టమే జరిగింది. ఇడుపులపాడు డొంక వెంట ఆనుకొని ఉన్న పొలాల్లో వర్షపు నీరు ప్రవహించే వరవతో శుద్ధబావి కుంటలోకి

కాలువలో నిలిచిన నీళ్లు పాచిపట్టిన దృశ్యం

వర్షపు నీరు చేరి నాగుల చెరువులోకి ప్రవహిస్తుంది. వర్షపు నీటికి తోడు గత మూడు దశాబ్దాల క్రితం ఎన్ఎస్పీ కాలవంచి చెరువుకు సాగరు నీరు ప్రవహించే విధంగా తూములు ఏర్పాటు చేశారు. గత కొన్నేళ్ళ క్రితం రావి సుబ్బారావు చేను వద్ద నుంచి భూములు సక్రమంగా లేకపోవడం, పైపులైన్ వేయకపోవడంతో నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడింది. దీంతో అక్కడ నుంచి సుద్దబావి వరకు వేసిన తూములు గతంలో తొలగించారు. అధిక వర్షాలు పడినప్పుడు గంటల్లోనే 23 ఎకరాల చెరువు నిండిన సందర్భాలు ఉన్నాయి. ఇటీవల రూ.30 లక్షలు ఖర్చు చేసి ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో మురుగు నీటి పారుదలకు ఏర్పాటు చేసిన కాలువతో ప్రస్తుతం ఇబ్బంది ఏర్పడింది. వర్షపు నీరు చెరువులోకి చేరటం లేదు. నిర్మాణం చేపట్టేటప్పుడు ఆర్డబ్ల్యూఎస్ డిఇ సతీష్ చంద్ర, జేజి జ్యోతి ఆ విషయం పట్టించుకోలేదు. ఇప్పుడు నీరు నిలబడిన విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదు. పంచాయితీ నిధులతో పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో రూ.30 లక్షలతో పనులు చేపట్టినట్లు తెలిపారు. అయితే చెరువు చుట్టూ ఉన్న మట్టినే జెసిబితో ముందు అక్కడికక్కడ సరి చేశారు. చెరువు చుట్టూ గ్రావెల్ తోలారు. పనులు ప్రారంభించినప్పుడు చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ వేస్తామని, వాకింగ్ టైల్స్ పరుస్తామని పిఆర్ జెఇ ఆనంద్, కాంట్రాక్టర్లు తెలిపారు. అయితే రూ.30 లక్షలకు చెరువు చుట్టూ ఎర్ర గ్రావెల్ పలుచగా పరిచి వదిలేశారు. ఇప్పటివరకు వాకింగ్ ట్రాక్‌కు సంబంధించి ఎలాంటి పనులు చేపట్టలేదు. ఈ విషయమై పిఆర్‌జెఇని అడుగగా వాకింగ్ ట్రాక్ స్టైల్స్ వేస్తే మోకాళ్ళ నొప్పులు వస్తున్నాయని అంటున్నారని, ప్రస్తుతం నిబంధనలో టైల్స్ వేయవద్దని చెప్పారని, అందువలన టైల్స్ వేయలేదని తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్, పిఆర్ అధికారులు ఇప్పటివరకు కాంట్రాక్టు ఎవరి పేరు మీద ఉంది, ఎంత మంది చేశారన్న విషయాన్ని అడుగితే స్పష్టంగా తెలపలేదు. సమాచారం ఇవ్వకుండా తాత్సార్యం చేస్తున్నారు. ఏదేమైనా అధికారం అండతో అధికారులు, కాంట్రాక్టు దారులు కాసులు పంచుకొని అభివృద్ధి పేరుతో ప్రయోజనం లేని పనులు అవగాహన రాహిత్యంగా చేసి వదిలేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు చెరువు అభివృద్ధి పనులు పరిశీలించి గతంలో మాదిరి వరవలో నుంచున్న నీటిని, వాన నీటిని చెరువులోకి ప్రవహించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. చెరువులో ప్రస్తుతం ఉన్న చెడిపోయిన కలుషిత నీటిని శుభ్రం చేయాలని అంటున్నారు. వర్షపు నీరు చెరువులోకి చేరకుండా సాగర్ కాలువ నీరు మాత్రమే చెరువుకు పెట్టటం వలన నీరు ఎక్కువగా పాడైపోతుందని గ్రామస్తులు తెలిపారు.

వరుసగా పైపులైన్ మరమ్మతులు

- తరచూ పైపులైన్ మరమ్మత్తులు
- నాశిరకం పనులతో నిధులు వృధా
- శాశ్వత పరిష్కారానికి నిధుల్లేవన్న కమీషనర్

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణంలో తాగునీటి పైపులైన్లు తరచూ లీకవుతున్నాయి. త్రాగునీటి పైపుల తాత్కాలిక మరమ్మత్తులతో ప్రజాధనం వృధా అవుతున్నాయి. శాశ్వత పరిష్కారం చూపాల్సిన అధికారులు లీకైన ప్రతిసారీ తాత్కాలిక పనులు చేసి నిధులు వృధా చేస్తున్నారు. స్థానిక జిబిసి రోడ్డులో అంతర్గత త్రాగునీటి పైపులు లీకులకు కేంద్ర బిందువుగా మారింది. ఆర్ట్స్ కళాశాల మొదలు డిఎంపల్లి వరకు జిబిసి రోడ్డు పొడవునా నిత్యం ఏదో ఒక చోట త్రాగునీటి పైపులు లీకవుతూనే ఉంది. ఒక్కొక్క చోటైతే నాలుగు సార్లు పైపులు పగిలి లీకైన దాఖలాలు ఉన్నాయి. గడియార స్తంభం సెంటర్లో పైపుల లీకులకు అడ్డుకట్ట వేయడంలో మున్సిపల్ అధికారులు కసరత్తు చేస్తున్నారు. అయినప్పటికీ ఫలితం కనిపించడం లేదు. తాత్కాలిక మరమ్మత్తులు చేస్తున్నారు. లీకులు పడిన చోటే లీకులు ఏర్పడుతున్నాయి. లీకైన ప్రతిసారి మున్సిపల్ నిధులు వెచ్చించి మరమ్మత్తులు చేస్తున్నారు. శాశ్వత పరిష్కారం చూపడం లేదు. లీకులు అరికట్టేందుకు శాశ్వత పరిష్కారానికి అన్వేషించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. పైపు లీకు ఏర్పడిన చోట జెసిబితో తవ్వేసి సరి చేసేందుకు రోజుల తరబడి సమయం పడుతుంది. తాజాగా గడియార స్తంభం సెంటర్లో ఇదే పరిస్థితి నెలకొని ఉంది. శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి

నడిరోడ్డుపై పైపు లీకు మరమ్మత్తులకు తవ్విన గుంట

చెందుతున్నప్పటికీ పట్టణంలో పైపుల లీకులు నివారణకు సాంకేతిక పరిజ్ఞానం ఏమైందనే ప్రశ్నలు వస్తున్నాయి. పరిజ్ఞానం లేని సాంకేతిక సిబ్బంది లోపమా లేక అధికారులు పర్యవేక్షించడంలో అలసత్వమా అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. పరిజ్ఞానం లేని సిబ్బందితో ఇక్కడ లీకైన పైపులకు మరమ్మత్తులు నిర్వహిస్తున్నారనే విమర్శిస్తున్నారు. ఒకే చోట వరుసగా పైపులు లీకవుతున్నప్పటికీ శాశ్వత పరిష్కారం అన్వేషించడం లేదు. ఇప్పటికైనా పైపుల లీకుల నివారణకు శాశ్వత పరిష్కారానికి శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

పాత పైపులు కావడంతో తరచూ లీకులు

పట్టణంలో త్రాగునీటి కోసం అమర్చిన పైపులు పాతవి కావడంతో తరచూ లీకులు ఏర్పడుతున్నాయని మున్సిపల్ కమిషనర్ రఘునాధరెడ్డి తెలిపారు. పట్టణంలో పూర్తిస్థాయి త్రాగునీటి సరఫరాకు కొత్త పైపులు నిర్మించాలంటే రూ.కోట్లలో ఖర్చవుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం అంత వ్యయాన్ని భరించే పరిస్థితి పురపాలక సంఘానికి లేదని తెలిపారు.

ప్రమాదభరితంగా విద్యుత్ తీగలు

ప్రజాశక్తి - చుండూరు

మండలంలోని అంబేద్కర్ నగర్‌లో విద్యుత్ తీగలు స్తంభాల మధ్యలో కిందికి వేలాడుతున్నాయి. చిన్న, చిన్న స్థంభాలతో విద్యుత్ తీగలు కిందకు ఉన్నాయి. పిర్యాదు ఇచ్చినప్పటికీ విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదు. నిధులు మంజూరైనప్పటికీ విద్యుత్ అధికారులు పనిచేయడం లేదని జగనన్న కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మీటర్లుకు దరకాస్తు చేసుకుంటే బిగించడానికి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇంటి పక్కన వున్న తీగలకు ప్లాస్టిక్ గొట్టాలు తొడగటానికి రూ.వెయ్యి వసూలు చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లోనే విద్యుత్

కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలు

తీగలు కిందికి వాలి ప్రమాదకరంగా ఉన్నాయని చెబుతున్నారు. అధికారులు పట్టించుకుని సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

'కమిషనర్ ఆచూకీ చెప్పండి.?'

ప్రజాశక్తి - చీరాల

మున్సిపల్ కార్యాలయ పరిస్థితి పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా తయారైంది. పట్టణ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారంలో సిబ్బందికి ఆదర్శంగా ఉండాల్సిన మున్సిపల్ కమిషనర్ విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కౌన్సిలర్లు, ప్రజలు, కార్యాలయ ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. వార్డుల్లో ప్రజా సమస్యలు పట్టించుకోవడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కార్యాలయంలో ఆయన కుర్చీ ఎప్పుడూ ఖాళీగానే దర్శనం ఇస్తుంది. మున్సిపల్ కార్మికుల సమస్యలపై అనేకమార్లు సిఐటియు నాయకులు ఇచ్చిన అర్జీల్లో ఒక్కటి కూడా పరిష్కరించలేదు. పట్టణంలోని 33 వార్డుల్లో పారిశుధ్యం, డ్రైనేజీ సమస్యలపై పర్యటించిన దాకలు లేవు. మునిసిపల్ చైర్మన్ మించాల సాంబశివ రావుకు వినతి చేసుకున్నప్పటికీ ఆ అర్జీల పరిష్కారానికి కమిషనర్‌తో చర్చించాలన్న అందుబాటులో ఉండటం లేదని తెలిసింది. కమీషనర్ విషయంపై కాంట్రాక్టర్లు, కౌన్సిలర్లు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసినట్టు సమాచారం. ఇదే ధోరణితో కమిషనర్ ఉంటే రాబోయే స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీకి తీవ్ర ప్రతికూలత ఏర్పడుతుందని కౌన్సిలర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కమిషనర్ ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డుల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలు పరిష్కరించాలని ప్రజల కోరుతున్నారు.

రోడ్డుపైకి ఒరిగిన విద్యుత్ స్తంభం

పొంచి ఉన్న ప్రమాదం

ప్రజాశక్తి - మేదరమెట్ల

కొరిసపాడు మండలంలోని పమిడిపాడు పంచాయతీ కనగాలవారిపాలెం వెళ్లే దారిలో పెట్రోల్ బంకు దాటిన తర్వాత రెండు విద్యుత్ స్తంభాలు రోడ్డు వైపుకు ఒరిగి ప్రమాదకరంగా ఉన్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆ రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని ప్రయాణం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక విద్యుత్తు సిబ్బంది దృష్టికి తీసుకెళితే తమ పై అధికారికి తెలపండనే నిర్లక్ష్యపు సమాధానం చెప్పారని గ్రామస్థులు చెబుతున్నారు. ఉన్నతాధికారులైన స్పందించి ఒరిగిన విద్యుత్ స్థంభాలను సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజాశక్తి
సోమవారం 13 అక్టోబర్ 2025

మండలంలో పనులు లేవు..గౌరవ వేతనం లేదు..

- మూడేళ్లుగా ఎంపీటీసీలకు గౌరవ వేతనాలు లేవు
- సమావేశానికి ఎందుకు రావాలని ప్రశ్న..
- సమావేశాలకు తగ్గుతున్న హాజరు

ప్రజాశక్తి - పంగులూరు

మండల సర్వసభ్య సమావేశాలు బోసిపోతున్నాయి. ప్రజా సమస్యలు చర్చకు రావడం లేదు. సమస్యలపై మాట్లాడేవారు లేరు. సమస్యలు పట్టించుకునే వారు కూడా లేరు. రూ.లక్షలు ఖర్చుపెట్టి గెలిచినా ఎలాంటి ఉపయోగం లేదు. ఈ పదవులు మా కెందుకు అంటూ ఎంపీటీసీలు ప్రశ్నిస్తున్నారు. నాలుగేళ్ల క్రితం జరిగిన ఎన్నికల్లో గెలిచేందుకు రూ.లక్షలు ఖర్చుపెట్టారు. గ్రామాల్లో ఎంపీటీసీలుగా గెలిచారు. తమపై నమ్మకంతో

పంగులూరు ఎంపిడిఒ కార్యాలయం

ఓట్లేసి గెలిపించిన ప్రజానీకానికి ఈ నాలుగేళ్లలో ఏమి చేయ లేకపోయారు. ఏదైనా సమస్యను పరిష్కరిద్దామంటే ప్రభుత్వం, అధికారుల నుంచి సహకారం అందటం లేదు. అసలు తాము పదవిలో ఉన్నామా? లేమా? అంటున్నారు. గ్రామాల్లో ఏ చిన్న పని చేయలేని పరిస్థితి ఉందంటున్నారు. ఎంపీటీసీలకు నెలకు రూ.3వేలు చొప్పున గౌరవ వేతనం ఇవ్వాల్సి ఉంది. గత మూడేళ్లుగా అవికూడా ఇవ్వడం లేదని ఎంపీటీసీలు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు నెల జీతాలు తీసుకుంటున్నారని, తమ గురించి పట్టించుకోవడం లేదని అంటున్నారు. ఏ పనీ చేయించలేనప్పుడు తమకు ఈ పదవులు ఎందుకని ప్రశ్నిస్తున్నారు. దీంతో సర్వసభ్య సమావేశాలకు నామ మాత్రంగానే హాజరవుతున్నారు. మండలంలో 13 ఎంపీటీసీలు ఉండగా ఒక్కోసారి ముగ్గురే హాజరవుతున్నారు. షాడో ఎంపీటీసీలు ఎంపీటీసీల సంతకాలు ఫోర్జరీ చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎంపీటీసీలను గుర్తించి, తగిన ప్రాధాన్యత ఇచ్చి, గౌరవ వేతనాలు విడుదల చేయాలని ఎంపీటీసీలు కోరుతున్నారు.

మాట్లాడుతున్న బుద్ధిస్ట్ దోవా రమేష్‌రాంజీ

14న దీక్షా దినం

ప్రజాశక్తి - రేపల్లె

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బౌద్ధ దీక్ష చేపట్టిన అక్టోబర్ 14న జిల్లాలోని భట్టిప్రోలు బౌద్ధ క్షేత్రం వద్ద 70వ దమ్మ దీక్షా దిన వేడుకలకు బుద్ధిస్టు, అంబేద్కర్, పూలే వాదులు హాజరు కావాలని నవ బుద్ధిస్ట్ సొసైటీ కార్యదర్శి దోవా రమేష్ రాంజీ కోరారు. పట్టణంలోని సొసైటీ కార్యాలయం లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డారు. 1956 అక్టోబర్ 14న నాగపూర్ వేదికగా లక్షలాది మంది దళితులు అంబేద్కర్ సారథ్యంలో బౌద్ధాన్ని స్వీకరిం చిన సందర్భాన్ని గుర్తు చేశారు. దేశంలోనే పురాతనమైన భట్టిప్రోలు బౌద్ధస్థూపం వద్ద 70వ దమ్మ దీక్షా దిన వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బౌద్ధ రచయితలు బొర్రా గోవర్ధన్, భీమ్రేడ్ కంచర్ల శేషు కుమార్, బొనిగల రామారావు, తంగిరాల సోనీ హాజరవుతారని తెలిపారు. సమావేశంలో సొసైటీ కోశాధికారి కర్రా బాబురావు, నెరుసు వెంకటరావు నాయుడు, తురిమెళ్ళ శ్యామ్ పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎయు విసి రాజశేఖర్

ప్రజా జీవన సామాజిక సమ్మిళితం పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - బాపట్ల

భారతదేశ ప్రత్యేక సామాజిక, రాజకీయ దృశ్యంలో ప్రజా విధానం, సామాజిక సమ్మిళితత్వాన్ని ప్రోత్సహించడంలో సాంఘిక సంక్షేమ శాస్త్రంలో విశ్లేషనాత్మకమైన రచనలు చేసిన మండలంలోని వెదుళ్ళపల్లికి చెందిన నూర్ భాషా బాబావలి రచనా సంకలనాన్ని ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ పి రాజశేఖర్ ఆదివారం ఆవిష్కరించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రోగ్రాం అధికారిగా విధులు నిర్వహిస్తున్న బాబావలి 20కిపైగా రచించిన వ్యాసాలు జాతీయ పత్రికల్లో ప్రచురితం అయ్యాయి. సామాజిక అంశాలపై ఆయన రచనలు ఎంతో ఆలోచింపజేసేవిగా ఉన్నాయని అన్నారు. విశాఖపట్నంలో జరిగిన ఈ పుస్తకావిష్కరణకు హాజరైన పలువురు ప్రముఖులు నూర్ భాషా బాబావలిని అభినందించినట్లు వెదుళ్ళపల్లిలో ఆయన సోదరుడు నూర్ భాషా తెలిపారు. పుస్తక ఆవిష్కరణ అనంతరం సెంటర్ డైరెక్టర్ సుబ్బారావు, సిహెచ్ ప్రభాకరరావు, శివరామకృష్ణ, విరాజరాణి, నల్లమద్ది రామారావు, సిహెచ్ సుదర్శన్, చల్లగుండ్ల శ్రీనివాసరావు, రాముడు, మోహన్ అభినందించారు.

ఏలూరి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి - యద్దనపూడి

శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో యద్దనపూడి జడ్పీ హై స్కూల్లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. శిబిరాన్ని ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, నోవా అగ్రిటెక్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్, గుంటూరు శంకర కంటి వైద్యశాల సౌజన్యంతో వైద్యులు ప్రజలకు వైద్య సేవలు అందించారు. 505 మందికి వైద్య పరీక్షలు చేశారు. వారిలో 215 మందిని శస్త్ర చికిత్సకు సిఫార్సు చేశారు. కంటి పరీక్షల తోపాటు బిపి, షుగర్, ఇసిజి, రక్త పరీక్షలు చేశారు. అవసమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించే ఏర్పాట్లు ట్రస్ట్ తరపున చేసినట్లు ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. వైద్య శిబిరంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి, ఏలూరి నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో టిడిపి నాయకులు రావిపాటి సీతయ్య మాట్లాడారు. ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు ప్రజల సంక్షేమం కోసం సేవా

వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. టిడిపి మండల అధ్యక్షుడు నల్లప నేని రంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వరావు, తారక రామారావు, ధూళిపాల వెంకటస్వామి, నేహమ్యరావు, సాంబయ్య, గోరంట్ల సాంబయ్య, వెంకటేశ్వర్లు, కనకరాజు, వాసు, అనిల్, యద్దనపూడి సర్పంచ్ రేణుక బాల కోటేశ్వరరావు, కారుమంచి కృష్ణ, సుబ్బయ్య, సుధీర్, వీరయ్య, నాగరాజు, హరిప్రసాద్, వీరయ్య, రామారావు, బాజీ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ ఉపాధ్యాయులకు ఘన సత్కారం

ప్రజాశక్తి - వేమూరు

నియోజకవర్గంలోని చుండూరు, అమర్తలూరు, వేమూరు, కొల్లూరు, భట్టిప్రోలు మండలాల పరిధిలో మెగా డిఎస్సి పరీక్షల ద్వారా 60 మంది అభ్యర్థులు ఉపాధ్యాయులుగా ఎంపిక య్యారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో వీరందరికీ శాసన సభ్యులు నక్క ఆనందబాబు సన్మానం చేసి అభినందించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కృషికి, విద్యా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించ కుండా నిరుద్యోగులను గత ప్రభుత్వం మోసం చేసిం

డీఎస్సీ అర్హత సాధించిన అభ్యర్థులతో ఎమ్మెల్యే ఆనందబాబు

దని అన్నారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన 2లక్షల ఉద్యోగాల్లో ఒక్కటీ నెరవేర్చలేదని అన్నారు. ఎంఇఒ వెంకటేశ్వరరావు, డీఎస్సీ ఉపాధ్యాయులు ఉన్నారు.

కేన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

క్యాన్సర్ అంటే భయపడాల్సిన పనిలేదని, క్యాన్సర్ అంటే క్యాన్సిల్ అనే మాట వాస్తవం కాదన్న విషయాన్ని ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని క్యాన్సర్ వైద్యులు డాక్టర్ హరీష్ అన్నారు. స్థానిక టిఎం రావు ఉన్నత పాఠశాల్లో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక దశలో క్యాన్సర్ గుర్తిస్తే తప్పకుండా జీవించే అవకాశం ఉంటుందని అన్నారు. డాక్టర్ హరీష్, డాక్టర్ హరిత క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించారు. క్యాన్సర్ రావడానికి ప్రధాన కారణం జీవన విధానంలో వచ్చిన మార్పులేనని అన్నారు. అధిక బరువు కారణంగా బీపీ, షుగర్, క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. జీవన విధానాల్లో వస్తున్న లోపాలు వివరించారు. వివిధ రకాల పరీక్షలు నిర్వహించడం, ముందుగా స్క్రీనింగ్ పరీక్షల ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. 40ఏళ్ల దాటిన ప్రతీ స్త్రీ ఏడాదికి ఒక్కసారైనా పరీక్షలు

మాట్లాడుతున్న డాక్టర్ హరీష్

చేపించుకోవాలని అన్నారు. బ్రెస్ట్ ప్రాంతాల్లో ఏమైనా గడ్డలు ఉన్నాయేమో అప్పుడప్పుడు చూసుకోవాలని అన్నారు. అనంతరం డాక్టర్లు ఇద్దరినీ ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మల్లిఖార్జునరావు, చందులూరి రామకోటేశ్వరావు, ఎం లీలామో హనారావు, ఆచార్యులు, రావూరి సత్యనారాయణ మూర్తి, ఆయుర్వేద వైద్యులు డాక్టర్ దివి నాగ శేషాచార్యులు, భరతుల శ్రీధర్, చిదంబరం, బండారు శ్రీనివాసరావు, కోట నాగరాజన్ పాల్గొన్నారు.

విఆర్ఒలను అభినందిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

కోలాటం ప్రదర్శించిన విఆర్ఒలు

ప్రజాశక్తి - పర్చూరు

బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడల పోటీలు ఘనంగా నిర్వహించారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హులవుతారని పర్చూరు తహశీల్దారు పి బ్రహ్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని విఆర్ఒలు ఆకర్షణీయమైన కోలాట ప్రదర్శనతో ప్రేక్షకులను అలరించారు. కళాత్మక నృత్యాలతో విఆర్ఒలు తమ ప్రతిభ చాటుకున్నారు. ఈ ప్రదర్శన తిలకించిన కలెక్టర్ వి వినోద్ కుమార్ పర్చూరు విఆర్ఒలను అభినందించారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు రెవెన్యూ సిబ్బందిలో ఐక్యతను పెంపొంది స్తాయని పేర్కొన్నారు. క్రీడా విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోటీలకు వివిధ మండలాల రెవెన్యూ అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

ఫెన్సింగ్ ప్రారంభిస్తున్న రోటరీ ప్రతినిధులు

నాగులపాలెం చెరువు కట్టపై ఫెన్సింగ్

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని నాగులపాలెం చెరువు కట్టపై రూ.3లక్షల వ్యయంతో రోటరీ క్లబ్ సహకారంతో నిర్మించిన ఫెన్సింగ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ మాట్లాడారు. ఫెన్సింగ్ వేయటం వలన చెరువులోని నీరు కలుషితం కాకుండా ఉంటుందని తెలిపారు. పశువులు చెరువులోకి వెళ్లకుండా రక్షణ గోడగా ఉంటుందని అన్నారు. తద్వారా నీరు కలుషితం కాకుండా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి కోమటి ఆంజనేయులు, తేళ్ల రమేష్ చంద్ర, కొల్లా నరేంద్ర కుమార్, కొల్లా సుబ్బారావు, కొల్లా కొండలరాయుడు, పోలిశెట్టి చంద్రశేఖరరావు, ఆర్‌సిసి ప్రెసిడెంట్ రాఘవయ్య, చాగంటి నాగేశ్వరరావు, కొల్లా శ్రీనివాసరావు, అడ్డగడ చిన్న నాగేశ్వరరావు, కొలసాని శ్రీనివాసరావు, అడ్డగడ్డ రఘుబాబు, మండూరి కృష్ణ, చాగంటి రామారావు, కొల్లా సురేష్ పాల్గొన్నారు.

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

శ్రీశైల గాయత్రి పీఠాధిపతిగా 'చల్లా'

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని రావూరిపేటకు చెందిన చల్లా రామారావు శ్రీశైల గాయత్రి పీఠాధిపతిగా 2026 ఫిబ్రవరి 26న శ్రీశైలంలో బాధ్యతలు స్వీకరించనున్నట్లు పీఠం ప్రధాన కార్యదర్శి అంబాబత్తుల అండకొండ రాముడు తెలిపారు. రావూరిపేట శివాలయం ప్రాంగణంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. పీఠం ఉత్తరాధికారిగా కారుపర్తి తేజేశ్వరశర్మ నియమితులయ్యారని తెలిపారు. రామారావు మాట్లాడుతూ శ్రీశైలం గాయత్రి పీఠాధిపతిగా బాధ్యతలు స్వీకరించటం సంతోషంగా ఉందని అన్నారు. సంబంధిత కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కోశాధికారి మెగా వెంకటేష్, ట్రస్ట్ సభ్యులు చల్లా లక్ష్మణరావు, మహాదేవమూర్తి, బాల శంకర్రావు, తారక బ్రహ్మం, సజ్జ విశ్వనాథ్, వీర రాఘవ, ప్రొఫెసర్ గౌరాభత్తుని రవిబాబు, రాహుల్ జి, బండ్ల బాబు, బట్టమోహనరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఆర్ఓ చినఓబులేసు

ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం స.హ.చట్టం

అవగాహన ర్యాలీ ప్రారంభించిన డిఆర్ఓ చినఓబులేసు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం వంటిదని జిల్లా రెవెన్యూ అధికారి బి.చినఓబులేసు తెలిపారు. సమాచార హక్కు చట్టం 20వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఒంగోలులో ర్యాలీ, సమావేశం నిర్వహించారు. ర్యాలీని డిఆర్ఓ ప్రారంభించగా, ఒంగోలు కలెక్టర్ కార్యాలయం నుంచి నెల్లూరు బస్టాండ్ మీదుగా చర్చి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం అమలులోనికి వచ్చి 20 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో ర్యాలీ, సమావేశం నిర్వహించామన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలు అడిగిన సమాచారాన్ని అధికారులు అందించాలన్నారు. ప్రజలు సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకుని అవసరమైన సమాచారాన్ని పొందవచ్చునని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం విజయవాడలోని ప్రధాన సమాచార కార్యాలయం అధికారులు వర్చువల్ కూడా విచారణలు నిర్వహిస్తున్నారని ఇది ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఒంగోలు ఆర్డిఓ కళావతి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజయ జ్యోతి, జిల్లా విద్యా శాఖాధికారి ఏ.కిరణ్ కుమార్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిని పట్టుకున్న పోలీసులు

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే ఉపేక్షించం..

ఎస్పీ ఉమామహేశ్వర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని ఉపేక్షించ బోమని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ హెచ్చరించారు. గడచిన నెలరోజుల కాలంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు వారి పరిధిలోని బహిరంగ ప్రదేశాల్లో నిఘా ఉంచి, డ్రోన్‌ల ద్వారా నిశితంగా పరిశీలిస్తూ.. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిని గుర్తించి 1200 మందికిపైగా వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ నేరాలు జరగడానికి బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం కూడా ప్రధానమైన కారణమని, అంతేకాకుండా దాని వల్ల సాధారణ ప్రజలకు, మహిళలకు తీవ్రమైన అసౌకర్యం కలుగుతుందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ మద్యం మత్తులో చిన్న కారణానికి కూడా తీవ్రమైన నేరాలకు పాల్పడిన ఘటనలు జరిగాయని పేర్కొన్నారు. సెప్టెంబర్ 13 నుండి ఇప్పటి వరకు, కేవలం నెలరోజుల్లోనే 1200 మందికిపైగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని అదుపులోకి తీసుకుని, వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. మహిళ భద్రత, నేర నియంత్రణే ప్రధాన లక్ష్యంగా బహిరంగ ప్రదేశాల్లో నిఘా కొనసాగిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని వాడరేవు, రామాపురం బీచ్, సూర్యలంక తదితర సముద్రతీర ప్రాంతాలకు శని, ఆదివారాల్లో యాత్రికులు అధిక సంఖ్యలో విహారయాత్రలకు వస్తుంటారన్నారు. చుట్టుపక్కల జిల్లాలు, తెలంగాణ రాష్ట్రం నుండి వచ్చే యాత్రికులు కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరంగా గడిపేందుకు, ఎటువంటి అసౌకర్యం తలెత్తకుండా ఉండేందుకు తీరప్రాంతాల్లో పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రదేశాలపై డ్రోన్‌ల ద్వారా నిఘా ఉంచుతున్నట్లు తెలిపారు.

ప్రజల్లో చైతన్యం వచ్చినప్పుడే..

ప్రభుత్వాలు తల వంచుతాయి..

- 'వెలిగొండ'ను తక్షణమే పూర్తి చేయాలి
- మాజీ ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి-గిద్దలూరు

పిల్లి గుడ్డిదయితే ఎలుక ఎకసెక్కలాడింది అన్న చందంగా ప్రస్తుత ప్రభుత్వాలు తయారయ్యాయని, ప్రజలు ప్రశ్నించకపోవడంతో ప్రభుత్వాలు ఇంకా ప్రజలను మోసం చేస్తున్నాయని.. ఎప్పుడైతే ప్రజలలో చైతన్యం వస్తుందో అప్పుడు ప్రభుత్వాలు ప్రజలకు తలవంచుతాయని జనవిజ్ఞానవేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు అన్నారు. పట్టణంలోని విశ్వభారతి స్కూల్ ప్రాంగణంలో జనవిజ్ఞాన వేదిక, ప్రజాసంఘాల ఆధ్వరంలో ఏర్పాటు చేసిన 'వెలిగొండ పూర్తయ్యేనా? తాగు, సాగునీటి కష్టాలు తీరేనా?' అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి నిర్మాణానికి సుమారు రూ.3600 కోట్లు అవసరమని, ప్రభుత్వం ప్రతిసారీ రూ.200 కోట్లు విడుదల చేస్తున్నాం.. రూ.300 కోట్లు విడుదల చేస్తున్నాం.. అంటూ.. త్వరగా పూర్తి చేస్తాం.. అంటూ ఊదరగొడుతోంది తప్ప నేటికీ పూర్తి చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనైనా వెలిగొండకు నిధులు విడుదల చేసేలా ప్రజలు, ప్రజా సంఘాలు ఐక్యంగా పోరాడి స్థానిక ప్రజాప్రతినిధులపై, రాజకీయనాయకులపై ఒత్తిడి తెచ్చి వారు వెలుగొండను త్వరితగతిన పూర్తి చేసేలా పూనుకోవాలన్నారు. ప్రజలలో ఐక్యత వస్తేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు.

రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ ఎన్.తులసిరెడ్డి మాట్లాడుతూ బడ్జెట్లో వ్యవసాయ రంగానికి నిధులు కేటాయింపులు పెంచాలని, కేటాయించిన నిధులను పూర్తిగా వినియోగించుకోవాలని తెలిపారు. ప్రభుత్వాలు నిధులన్నీ సంక్షేమ పథకాలకు కేటాయిస్తూ సాగునీటి ప్రాజెక్టులకు నిధుల లేమితో మొండిచేయి చూపించడం తగదన్నారు. గత 31 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురై నిర్మాణ దశలో ఉన్న వెలుగొండ ప్రాజెక్టును ఏడాదిలోగా పూర్తిచేసి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలోని గ్రామాల ప్రజలకు త్రాగునీరు సాగునీరు అందించి ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడుతూ ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించాలని తెలిపారు.

సామాజిక విశ్లేషకులు టి. ధనుంజయరెడ్డి మాట్లాడుతూ నిర్వాసితులకు తగిన పరిహారం చెల్లించి, నాణ్యత ప్రమాణాలతో వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. సభకు అధ్యక్షత వహించిన జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి పి.స్వరూపరెడ్డి మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతంలో శాశ్వత కరువు నివారణకు వెలుగొండ ప్రాజెక్టు ఒక్కటే శరణ్యమన్నారు. కార్యక్రమంలో విశ్రాంత తెలుగు ఆచార్యులు సూరం నారాయణరెడ్డి, గిద్దలూరు విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి. రవీంద్రనాథ్‌రెడ్డి, కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి బాలకోటయ్య మాట్లాడారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి జి శ్రీనివాస్ రెడ్డి పాఠశాల కరస్పాండెంట్ జి. రంగస్వామి రెడ్డి, ప్రిన్సిపాల్ బండారు ఆదిలక్ష్మి, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు పి రమణా రెడ్డి, సిఐటియు నాయకులు టి. ఆవులయ్య, డాక్టర్ అన్వర్, పాతాళ నాగేశ్వర స్వామి మాజీ చైర్మన్ శివాపురం ఆంజనేయులు పాల్గొన్నారు.

అటెండెన్స్ నమోదులో మార్గదర్శకాలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

రాష్ట్ర విద్యాశాఖ అటెండెన్స్ నమోదులో కొత్త మార్గదర్శకాలు రూపొందించింది. సోమవారం నుంచి విద్యాశాఖాధికారులు ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బందితో సహా అందరూ పాటించాలని జిల్లా విద్యాశాఖ నిర్దేశించింది. ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయుల బోధన కార్యక్రమాలు జరగాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ టీచర్ లేకుండా పాఠశాల నడవకూడదని డిఇఓ ఏ కిరణ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు..

సింగిల్ టీచర్ స్కూల్‌లలో ఉపాధ్యాయులు సెలవు తీసుకునే సందర్భంలో, డిప్యూటేషన్‌కి వెళ్ళే టీచర్ తప్పనిసరిగా ముందుగానే ఆ పాఠశాలకు డిప్యూటేషన్ నమోదు చేయాలి. పేరెంట్ స్కూల్‌లో హాజరు నమోదు చేసి తర్వాత వెళ్లడం చట్టవిరుద్ధం అని స్పష్టం చేశారు.

ఇన్ టైం, అవుట్ టైం తప్పనిసరి..

సెలవు పెట్టే వారు ముందుగానే డిడిఓ అనుమతితో లీవ్ యాప్‌లో లీవ్ అప్రూవ్ చేయించుకోవాలి. ఉపాధ్యాయులు సాయంత్రం పాఠశాల విడిచే ముందు అవుట్ టైం తప్పనిసరిగా క్యాప్చర్ చేయాలన్నారు. అలాగే డిఇఓ మొదలు, ఏపీసీ, డిప్యూటీ డిఇఓ, ఎంఇఓ, ఐటీ సిబ్బంది, సిఆర్ఎంటిలు తదితర కార్యాలయ సిబ్బంది ప్రతిరోజూ లీవ్ యాప్ ద్వారా హాజరు నమోదుచేయాలని ఆదేశించారు.

వివాదాలకు తావీయొద్దు...

హాజరు నమోదు ఆలస్యమైనా లేదా చేయకపోయినా కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ లేదా వి ఎస్కె టీమ్ నుండి ఫోన్ కాల్స్ వస్తే, వారితో గౌరవంగా మాట్లాడి సమస్య వివరించాలని, వాదనలకు దిగరాదని సూచించారు. ఉదయం హాఫ్‌డే లీవ్ పెట్టినవారు మధ్యాహ్నం 1.00 గంటకు ముందు హాజరు నమోదు చేయాలని, మధ్యాహ్నం లీవ్ పెట్టినవారు 12:30 తర్వాత అవుట్ టైం నమోదు చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థుల హాజరు ఉదయం 10 గంటల లోపే పూర్తి చేయాలన్నారు.

మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి చేయూత

- జిల్లాకు రెండు ఫిషింగ్ హార్బర్లు మంజూరు
- మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు కె.శ్రీనివాస్‌నాయక్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో ఉన్న మత్స్యకారుల సంక్షేమం కోసం, వారు ఆర్థికంగా ఎదిగేందుకు పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేయడమే కాక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా ఆర్థిక చేయూతను అందిస్తున్నట్లు జిల్లా మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు కె.శ్రీనివాస్ నాయక్ చెప్పారు. బాపట్ల జిల్లాలో 103 కిలోమీటర్ల మేర సముద్రతీరం, 65 మత్స్యకార గ్రామాలు ఉన్నాయి. జిల్లాలో అన్ని రకాల బోట్లు కలిపి 2,986 వరకు ఉన్నాయి. మత్స్యకారులు సముద్రంలో వేట సమయంలో ఎదుర్కొనే సమస్యల పరిష్కారం కోసం మత్స్యశాఖ తమ వంతు కృషి చేస్తోంది. జిల్లాలో మత్స్యకారుల సంక్షేమం, వారి ఆర్థికాభివృద్ధి కోసం అమలు చేస్తున్న పలు పథకాల గురించి శ్రీనివాస్‌నాయక్ 'ప్రజాశక్తి'కి ముఖాముఖి ద్వారా వివరించారు.

నిజాంపట్నంలో ఫిషింగ్ హార్బర్ నిర్మాణం

జిల్లాలోని నిజాంపట్నం, చీరాల వాడరేవులో రూ.902 కోట్ల అంచనాలతో రెండు ఫిషింగ్ హార్బర్లు మంజూర య్యాయి. నిజాంపట్నంలో హార్బర్ పనులు వేగంగా జరుగుతున్నాయి. చీరాల వాడరేవులో ఫ్లోటింగ్ హార్బర్ రెండేళ్ళ క్రితం మంజూరు అయింది. నీటిపై తేలియాడే విధానంలో నిర్మించే ఫ్లోటింగ్ జెట్టీ తరహా ఫిషింగ్ హార్బర్ నిర్మాణం జరగాల్సి ఉంది. అయితే గతేడాది ఫిషింగ్ హార్బర్ నిర్మాణ వ్యయాన్ని మూడో వంతుకు కుదించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా లోకాస్ట్ ఫిషింగ్ హార్బర్ నిర్మాణం కోసం నూతన ప్రతిపాదనలు చేశారు. ఈ మేరకు నిపుణుల బృందం చీరాల వాడరేవు తీరప్రాంతంలో పరిశీలన జరిపారు. వాడరేవు సమీపంలో ఉన్న ఈపురుపాలెం స్టయిట్‌కట్ కాలువను పడవల రాకపోకలకు అనుకూలంగా విస్తరించి జెట్టీల నిర్మాణాలు జరపడం ద్వారా ఫిషింగ్ హార్బర్ నిర్మాణం ఖర్చు తగ్గించవచ్చునని ప్రతిపాదించారు. ఇలా చేయడం వల్ల నిర్మాణ వ్యయం రూ.200 కోట్లకు తగ్గించవచ్చునని అంచనా వేశారు. ఈ మేరకు నూతన ప్రతిపాదనలకు ఆమోదం లభించాక ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులు చేపడుతారు.

జిల్లాలో స్థిరమైన ఆక్వాకల్చర్‌కు ప్రోత్సాహం

జిల్లాలో స్థిరమైన ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహించడానికి విస్తీర్ణం పెంచడానికి చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో ప్రస్తుతం 17603.80 ఎకరాల విస్తీర్ణంలో ఆక్వా కల్చర్ సాగు జరుగుతుంది. జిల్లాలో ప్రస్తుతం ఆక్వా జోన్ కానీ ప్రాంతాల కింద వర్గీకరించబడిన కొన్ని అర్హత కలిగిన ఆక్వా కల్చర్ ప్రాంతాలను పున్న సర్వే నిర్వహించడానికి ప్రభుత్వం సూచనలు, మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రస్తుతం జిల్లాలో 3067.16 ఎకరాలలో ఆక్వా కల్చర్ విస్తరింప చేయడానికి అనుకూలంగా ఉంది. భవిష్యత్తులో ఆక్వాకల్చర్ ను విస్తరింప చేయడానికి 3361.14 ఎకరాల భూమి అనువుగా ఉంది. ఈ భూములో స్థిరమైన ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహించడం జరుగుతుంది.

సమీకృత ఆక్వా పార్కు నిర్మాణం

జిల్లాలోని నిజాంపట్నం దిండి వద్ద 200 ఎకరాల్లో రూ.88 కోట్ల అంచనాలతో సమీకత ఆక్వా పార్కు నిర్మాణ పనులకు ఆమోదం లభించింది. ప్రస్తుతం భూమిని చదును చేసే పనులు జరుగుతున్నాయి. ఆక్వా పార్కులో నాణ్యమైన పండుగప్ప, పీతల పిల్లలు లభ్యమవుతాయి. వనామీ, టైగర్ రొయ్యల హేచరీలు నిర్మిస్తారు. అలానే సముద్రపు నాచు, రంగు చేపల పిల్లల ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటు చేస్తారు. సముద్ర ఆహార ఉత్పత్తుల ప్రాసెసింగ్ ప్లాంటు నిర్మిస్తారు.

సముద్రపు నాచు సాగుతో జీవనోపాధి

జిల్లా పరిధిలో 103 కిలోమీటర్ల మేర ఉన్న సముద్రతీరం సముద్రపు నాచు (సీవీడ్) ఉత్పత్తికి అనుకూలంగా ఉన్న నేపథ్యంలో తీరప్రాంత మత్స్యకార కుటుంబాలకు తగిన శిక్షణ ఇచ్చి వారి ద్వారా సీవీడ్ ఉత్పత్తి జరిపేందుకు కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే జిల్లాలోని పెదగంజాం ప్రాంతంలో పైలెట్ ప్రాజెక్టు కింద మత్స్యకారుల ద్వారా ప్రయోగాత్మకంగా దీని ఉత్పత్తి చేపట్టారు. సముద్రపు నాచు (సీవీడ్)అనేది పలు పోషకాల నిధిగా శాస్త్రవేత్తలు చెబుతున్నారు. పలు దేశాల్లో దీనిని ఆహారంగా తీసుకుంటున్నారు. దీనితో బిస్కెట్లు, పాస్తా, నూడుల్స్ తయారు చేస్తున్నారు. మందులు, ఎరువులు, పశువుల దాణాగా ఉపయోగిస్తున్నారు.

ఎఫ్ఎఫ్‌పిఓల ఏర్పాటు

జిల్లాలో మత్స్యకారులకు అండగా ఉంటూ మత్స్య రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందు కోసం ఫిష్ ఫార్మర్స్ అండ్ ప్రొడ్యూసర్స్ అసోషియేషన్లను (ఎఫ్ఎఫ్‌పిఓ) ఏర్పాటు చేస్తున్నారు. మత్స్యకారులు, ఆక్వా రైతులు ఇలా సంఘాలుగా ఏర్పడం వలన ఒనగూరే ప్రయోజనాల గురించి తెలియజేస్తున్నారు. చేపలు, రొయ్యల సాగు, ప్రాసెసింగ్, అమ్మకం, మార్కెటింగ్‌లు ఈ ఎఫ్ఎఫ్‌పిఓల ద్వారా చేపట్టడం వల్ల మత్స్యకారులు, ఆక్వా రైతులకు మరింత ప్రయోజనాలు దక్కుతాయి. సముద్రంలో వేటకు వెళ్ళే మత్స్యకారులకు డిజిల్ ఆయిల్ కొనుగోలుపై సబ్సిడీ ఇస్తున్నారు. ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీ ఇస్తున్నారు. మత్స్యకారులకు చేపల వేటే జీవనాధారం అయితే ప్రతి ఏడాది ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 సముద్రంలో చేపల వేట నిషేధం. చేపల గుడ్లు పునరుత్పత్తి జరిగే సంధికాలంగా పిలుస్తారు. ఈ కాలంలో సముద్రంలో వేట నిషేధం. ఈ సమయంలో మత్స్యకారుల ఆర్థిక చేయూత కోసం వేట నిషేధకాల భృతిని ఇస్తున్నారు. మత్స్యకార ఫించన్ పథకం ద్వారా జిల్లాలో 50 సంవత్సరాలు పైబడిన జిల్లాలో 4,094 మంది మత్స్యకారులకు నెలనెలా ఫించన్ అందజేస్తున్నారు.